
ప్రజాశక్తి
ఆదివారం 30 మార్చి 2025 8 పేజీలు


ప్రకాశం


బాపట్ల

రెట్టింపు బాదుడు

- 2024, మార్చిలో రూ.351 విద్యుత్ బిల్లు
- ఈ మార్చిలో రూ.749..
- ఒక మీటర్‌కు ఏడాదిలోనే రూ.398 బిల్లు అదనంగా పెరిగిన వైనం



పాత, కొత్త బిల్లులు

ప్రజాశక్తి-శింగరాయకొండ

కరెంట్ బిల్లులు ప్రజలకు చుక్కలు చూపిస్తున్నాయి. వాడుకున్న యూనిట్ల బిల్లే కాకుండా సర్‌ఛార్జీలు, ట్రూఅప్ ఛార్జీలు అంటూ.. అదనపు ఛార్జీలతో బిల్లులు రెట్టింపు వస్తున్నాయి. దీంతో సామాన్యులకు కరెంటు బిల్లు చూస్తే షాక్ కొట్టినట్టవుతోంది. శింగరాయకొండలో మాలకొండయ్య అనే వ్యక్తికి ఏడాదిలోనే కరెంటు బిల్లు రెట్టింపయ్యింది. పాత బిల్లు, ప్రస్తుత బిల్లు చూసుకొని.. రెట్టింపు భారం పడటంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత 2024లో మార్చి 12న మాలకొండయ్యకు రూ.351 బిల్లు వచ్చింది. 2025 మార్చి 26న రూ.749 బిల్లు రావటంతో మాలకొండయ్య ఆందోళన వ్యక్తం చేశారు. సంవత్సరంలోనే బిల్లు రూ.398 అదనంగా పెరిగిందని వాపోయారు. అదనపు ఛార్జీల భారాన్ని తగ్గించాలని కోరుతున్నారు.

'అమ్మ మనసు'కు అవార్డు

- బంగారు బాల్యం.. భేష్!
- ప్రత్యేక కార్యక్రమానికి 'స్కోచ్' ప్రదానం
- అవార్డు అందుకున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా


స్కోచ్ అవార్డు అందుకుంటున్న కలెక్టర్ తమీమ్అన్సారియా


బాలసదనంలో చిన్నారితో కలెక్టర్ అన్సారియా (ఫైల్)

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మానస పుత్రిక బంగారు బాల్యం కార్యక్రమానికి ప్రతిష్టాత్మకమైన స్కోచ్ అవార్డు దక్కింది. శనివారం ఢిల్లీలో జరిగిన స్కోచ్ అవార్డుల కార్యక్రమంలో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాకు నిర్వాహకులు ఈ అవార్డును ప్రదానం చేసి.. అభినందించారు.

ప్రకాశం జిల్లా కలెక్టర్‌గా ఏ.తమీమ్ అన్సారియా 2024 జూన్ 27న బాధ్యతలు చేపట్టారు. భౌగోళికంగా, సామాజికంగా భిన్న పరిస్థితులు ఉన్న జిల్లాపై అవగాహన కోసం జూలైలో ఆమె విస్తృతంగా క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ క్రమంలో జిల్లాలో, ముఖ్యంగా పశ్చిమ ప్రాంతంలో బాల్యవివాహాలు ఎక్కువగా జరుగుతుండడాన్ని గమనించారు. ఇలాంటి బాలికలలో పోషకాహార లోపాన్నీ గుర్తించారు. అదే నెల 27వ తేదీన ఒంగోలులోని బాల సదన్ , శిశుగృహను కలెక్టర్ సందర్శించారు. ముద్దులొలికే పాలబుగ్గల చిన్నారులు తల్లిప్రేమకు నోచుకోలేక, తండ్రి ఆదరణ లభించక అనాథలుగా ఉండడాన్ని చూసి చలించిపోయారు. ఒక స్త్రీగా, ఇద్దరు బిడ్డల తల్లిగా ఉన్న ఆమె హృదయం ద్రవించింది.!. పసిబిడ్డలను ప్రేమతో ఎత్తుకొని ▶ 2లో

సమిష్టి కృషితోనే జిల్లా అభివృద్ధి

- తాగునీటి సమస్య లేకుండా చర్యలు
- జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ
- ఉత్సాహంగా స్థాయీ సంఘాల సమావేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రజాప్రతినిధులు, అధికారుల సమిష్టి కృషితోనే ప్రకాశం జిల్లా అభివృద్ధి చెందుతుందని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పేర్కొన్నారు. జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయంలో శనివారం జడ్పీ ఛైర్‌పర్సన్ అధ్యక్షతన స్థాయీ సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జడ్పీ ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని జిల్లాలో ఎక్కడా తాగునీటి కొరత లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేయాలని సూచించారు. ఉపాధి హామీ పనులు వేగవంతం చేసి కూలీలకు పనులు కల్పించాలన్నారు. ప్రజాప్రతినిధులు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. సభ్యులకు పంపిన ఏజెండా ప్రకారం తొలుత 1, 7 స్థాయీ ▶ 2లో


మాట్లాడుతున్న జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

రాజకీయమంటే
అధికారం అనుభవించడం కాదు..

- బడుగు, బలహీనవర్గాల అభివృద్ధే లక్ష్యం
- మంత్రి అనగాని సత్యప్రసాద్


ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి అనగాని సత్యప్రసాద్

ప్రజాశక్తి-రేపల్లె

రాజకీయం అంటే అధికారం అనుభవించడం కాదని, ప్రజలకు సేవ చేయడమని, దేశ రాజకీయాలలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చి సంక్షేమ పాలన అందించిన ఏకైక పార్టీ టిడిపి అని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుత కీర్తిశేషులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం టిడిపి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి అనగాని మాట్లాడుతూ టిడిపి ఆవిర్భావంతో నాడు తెలుగు నాట అతిపెద్ద సామాజిక విప్లవానికి నాంది పలికినట్లు తెలిపారు. నాలుగు గోడల మధ్యకే పరిమితమైన రాజకీయం టిడిపి ఆవిర్భావంతో సామాన్యుడి ముంగిటకు చేరిందన్నారు. బడుగు, బలహీనవర్గాల ప్రజలు కేవలం ఓటర్లుగా మిగిలిపోకుండా రాజకీయాలను శాసించే స్థాయికి తీసుకువెళ్లాలనే ఆశయంతో వారికి పార్టీలో కీలక పదవులు ఇచ్చి రాజకీయ చైతన్యం కలిగించారని గుర్తు చేశారు. టిడిపి ఆవిర్భావంతో తెలుగుజాతి సత్తాను ప్రపంచానికి చాటిన మహనీయుడు ఎన్‌టిఆర్ అని కొనియాడారు. బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ మాట్లాడుతూ టిడిపికి చంద్రబాబు లాంటి నాయకుడు తరగని ఆస్తి అని తెలిపారు. కార్యక్రమంలో మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



తోఫా అందజేస్తున్న ట్రస్టు నిర్వాహకులు

రంజాన్ తోఫా అందజేత

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రంజాన్ సందర్భంగా సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 120 మంది పేద ముస్లింలకు స్మార్ట్ ఐఎంఎస్ సాఫ్ట్‌వేర్ కంపెనీ సహకారంతో రూ.1.80 లక్షల విలువైన కిట్లు, నిత్యవసర సరుకులను శనివారం పంపిణీ చేశారు. స్థానిక చీమకుర్తి రోడ్డులోని సూర్యశ్రీ చారిటబుల్ ట్రస్ట్‌లో ట్రస్ట్ చైర్మన్ షహనాజ్, స్మార్ట్ కంపెనీ ఉద్యోగి అనిల్, సెక్రటరీ సర్దార్ సరుకులు అందజేశారు. ట్రస్ట్ సెక్రెటరీ సర్దార్‌బాషా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే రంజాన్ తోఫా మా ట్రస్ట్ ద్వారా ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో స్మార్ట్ ఐఎంఎస్ స్టాఫ్వేర్ కంపెనీ సభ్యులు, సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.



జాళ్లపాలెంలోని బ్రహ్మంగారి మఠం

తిరునాళ్లకు 'జాళ్లపాలెం' ముస్తాబు

ప్రజాశక్తి-కొండపి

ఉగాది పర్వదినాన ఆనవాయితీగా జరిగే వీరబ్రహ్మేంద్ర స్వామి తిరునాళ్లకు జాళ్లపాలెం ముస్తాబైంది. ఆదివారం వైభవంగా తిరునాళ్ల నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ తిరునాళ్లకు జిల్లా నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా అనేక మంది భక్తులు వచ్చి మొక్కులను తీర్చుకుంటారు. తిరునాళ్ల సందర్భంగా నాలుగు విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేయనున్నారు. కందుకూరు, ఒంగోలు, పొదిలి డిపోల నుంచి ఆర్టీసీ 60 ప్రత్యేక బస్సులను జాళ్లపాలెంకు నడుపుతోంది. కొండపి సిఐ జి.సోమశేఖర్, ఎస్ఐల ఆధ్వర్యంలో స్థానిక పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించడంతో పాటు ఆలయం వద్ద కంట్రోల్ రూంను ఏర్పాటు చేశారు. తిరునాళ్లకు వచ్చే భక్తులకు కాకతీయ కమ్మసంఘం, డాకా పిచ్చిరెడ్డి తదితరులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీనికి తోడు స్వచ్ఛందంగా యువకులు చలివేంద్రం కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు.

సమిష్టి కృషితోనే జిల్లా అభివృద్ధి

(మొదటిపేజీ తరువాయి)

సంఘాల సమావేశం జరిగింది. తరువాత 2 వ స్థాయీ సంఘమైన గ్రామీణాభివృద్ధిపై సమీక్షించారు. 3, 4స్థాయీ సంఘాలైన వ్యవసాయం, విద్య, వైద్య శాఖల పై సమీక్షించారు. 5, 6 స్థాయీ సంఘాలైన స్త్రీ, శిశు సంక్షేమ, సాంఘిక సంక్షేమంపై సమీక్షా సమావేశంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానం ఇచ్చారు. సమావేశంలో దర్శి శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జడ్పీ సిఇఒ బి.చిరంజీవి, జడ్పీటిసిలు, మూడు జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

ప్రజలకు మాజీ మంత్రి సురేష్ ఉగాది శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కొండపి

ప్రజలకు, అధికారులకు, వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు మాజీ మంత్రి, వైసీపీ కొండపి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ తెలుగు సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రతి ఇంటా ఆనందం, ఆయురారోగ్యాలతో ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నిండాలని ఆయన కోరారు.

టీడీపీ బలోపేతానికి కృషి చేయాలి

ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి



ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న ఎంపీ మాగుంట, టీడీపీ నాయకులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

టీడీపీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి పిలుపునిచ్చారు. టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జిల్లా టీడీపీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి నూకసాని బాలాజీ, ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ మాగుంట మాట్లాడుతూ టీడీపీతో తెలుగు ప్రజలకు గౌరవం పెరిగిందన్నారు. పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయన్నారు. కష్టకాలంలోనూ పార్టీని నిలబెట్టిన కార్యకర్తల పట్టుదల అభినందనీయయన్నారు. ప్రకాశం జిల్లా పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ తెలుగుదేశం 43 ఏళ్లుగా ప్రజల గుండెల్లో నిలిచిపోయిందన్నారు. కార్యకర్తల త్యాగం, నిబద్ధత, పట్టుదలతో సాధ్యమైందన్నారు. కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, జిల్లా గ్రంథాలయం సంస్థ మాజీ చైర్మన్ వైవి సుబ్బారావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు అడకా స్వాములు, షేక్ కరిముల్లా, బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మోరుబోయిన గంగరాజు యాదవ్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆవుల శ్రీను, ఎస్‌సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుమర్తి హగ్గయ్య రాజు, రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక కార్యదర్శి నాళం నరసమ్మ, రాష్ట్ర రైతు కార్యదర్శి ఆవులూరి యలమంద, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల విభాగ రాష్ట్ర కార్యదర్శి షేక్ అబ్దుల్ అజీమ్, ఒంగోలు పార్లమెంటు ఉపాధ్యక్షులు కామేపల్లి శ్రీనివాసరావు, ఒంగోలు పార్లమెంట్ అధికారి ప్రతినిధి శాసనాల వీర బ్రహ్మం, ఒంగోలు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి దాసరి వెంకటేశ్వర్లు, కార్యదర్శులు కేశన శేషమ్మ, జి.పద్మావతి, తిరుపతిరావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు రావుల పద్మజ, ప్రధాన కార్యదర్శి, బీరం అరుణారెడ్డి, రెడ్డెమ్మ, బీసీ సెల్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి బెళ్లా శ్రీనివాసరావు, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి షేక్ బడే సాహెబ్, సీనియర్ నాయకులు నల్లూరి అశోక్, 20వ డివిజన్ అధ్యక్షులు బి.హరిబాబు, బీసీ సాధికార జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పందిళ్ళపల్లి శ్రీనివాసరావు, సాధికార రాష్ట్ర ముదిరాజ్ సంఘ సభ్యులు ఈర్ల విజయ్ కుమార్ రాజు, మహిళా నేతలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి రామకృష్ణ

బాలికలను వేధిస్తే శిక్ష తప్పదు

సీనియర్ సివిల్ జడ్జి రామకృష్ణ

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

బాలికలను శారీరకంగా, మానసికంగా వేధిస్తే కఠిన చర్యలు తప్పవని ఒంగోలు సీనియర్ సివిల్ జడ్జి సిహెచ్ రామకృష్ణ పేర్కొన్నారు. శనివారం దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పోక్సో చట్టంపై జరిగిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.కళ్యాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జడ్జి రామకృష్ణ మాట్లాడుతూ 18 ఏళ్ల లోపు బాలికలపైజరుగుతున్న అకృత్యాలను అడ్డుకోవడం కోసం పోక్సో చట్టాన్ని రూపొందించినట్లు వివరించారు. వికృత చేష్టలతో పిల్లలను వేధించడం, జీవించే హక్కును హరించిన వారిని ఈ చట్టం కఠినంగా శిక్షిస్తుందన్నారు. అత్యాచారానికి పాల్పడే నిందితులకు కఠినమైన శిక్షలతో పాటు మరణశిక్ష కూడా విధిస్తారని తెలిపారు. ఎస్ఐ అనిత, న్యాయవాది లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పోక్సో చట్టం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. కళాశాలలో అభ్యసిస్తున్న విద్యార్థినిలు, మహిళా అధ్యాపకులు శక్తి యాప్ పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. దీంతోపాటు ప్రతి ఒక్కరు ఆత్మ రక్షణ మెలకువలు తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ పి.ఇందిర, పలువురు అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

'అమ్మ మనసు'కు అవార్డు

(మొదటిపేజీ తరువాయి)

హత్తుకున్నారు. జిల్లా పరిపాలనా అధికారిగా ఉన్న ఆమెకు తన ప్రథమ కర్తవ్యం ఏమిటో బోధపడింది!. బాల్య వివాహాలలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉన్న ప్రకాశం జిల్లాను ఈ రుగ్మతతో పాటు పోషకాహార లోపం నుంచీ, బాల కార్మిక సమస్యల నుంచీ విడిపించి, ప్రతి బిడ్డ బాల్యం బంగారుమయం చేయాలని తలపోశారు. ఆమె మదిలో మెదిలిన ఆలోచనకు 'బంగారుబాల్యం' అని నామకరణం చేశారు.

బంగారు బాల్యం కార్యక్రమానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి నుంచి ప్రోత్సాహం లభించింది. ఈ కార్యక్రమం చేపట్టిన కలెక్టర్‌ను నోబెల్ బహుమతి గ్రహీత .కైలాష్ సత్యార్థి మెచ్చుకున్నారు. వీరి సమక్షంలో ఒంగోలులోని రిమ్స్ ఆడిటోరియంలో ఆగస్ట్ 29న 'బంగారు బాల్యం' కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. జిల్లాలోని పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి, సురక్షితమైన వాతావరణాన్ని కల్పించి, సాధికారత దిశగా వారిని నడిపించాల్సిన ఆవశ్యకతపై దష్టి పెట్టారు. ఈ క్రమంలోనే బాల్య వివాహాలకు కారణమవుతున్న వివిధ అంశాలను అన్వేషించి, సామాజికంగానూ బాధిత బాలిక కుటుంబపరంగానూ ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించడానికి ప్రతి కేసును సవాలుగా తీసుకోవాలని నిర్ణయించారు. ఇందుకోసం చిన్నారులే కేంద్రంగా (చైల్డ్ సెంట్రిక్) ఉండేలా వివిధ కార్యక్రమాలను అమలు చేయడంతో పాటు వాటిల్లో పిల్లలు కూడా పాల్గొనేలా చేసేలా చర్యలు చేపట్టారు. ఇళ్లల్లో కాకుండా ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగేలా పర్యవేక్షించి నవజాత శిశువులకు అవసరమైన బర్త్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డులు మంజూరు చేయటం, సకాలంలో టీకాలు వేసి వైద్య పరీక్షలు నిర్వహిస్తూ ఉండటం, పిల్లల్లో పోషకాహార లోపాన్ని సరిదిద్దటం, వయస్సును బట్టి అంగన్వాడీలు, పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు చేరుతున్నారో లేదో నిరంతరం పర్యవేక్షించటం, వాటిల్లో టాయిలెట్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడం, డ్రాప్ అవుట్ పిల్లలు ఉంటే వారిని తిరిగి పాఠశాలల్లో చేర్పించడం, బాల పంచాయితీలు, కిషోర బాలికల క్లబ్బులు ఏర్పాటు చేసి వాటిల్లో వారి అవసరాలపై వారే చర్చించేలా ఏర్పాటు చేయటం, బాలల హక్కుల ఉల్లంఘన జరగకుండా చేయడమే లక్ష్యంగా బంగారు బాల్యం కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ లక్ష్యాలను సాధించడానికి గ్రామ మండల, డివిజన్, జిల్లా స్థాయిలో ప్రత్యేకంగా 'బంగారు బాల్యం' కమిటీలను కలెక్టర్ ఏర్పాటు చేశారు.

ఏంటీ స్కోచ్.?

స్కోచ్ అనేది ఒక ప్రైవేట్ స్వతంత్ర సంస్థ. ఈ స్వతంత్ర సంస్థ అందించే పురస్కారాలను ఉన్నత పౌర గౌరవంగా అభిప్రాయపడతారు. సమాజాభివృద్ధికి ఉపయోగపడేలా నాయకత్వం, పరిపాలన, సేవలు తదితర అంశాలలో వ్యక్తులు, ప్రాజెక్టులు, సంస్థల సామర్థ్యానికి, అవి అమలు చేస్తున్న వినూత్న విధానాలకు గుర్తింపుగా ఈ అవార్డును ప్రకటిస్తుంది. అవార్డుకు ఎంపిక చేయటానికి స్కోచ్ లో ప్రత్యేక జ్యూరీ కూడా ఉంటుంది.

పరిపాలనాపరంగా జిల్లాలో వినూత్నంగా అమలు చేస్తున్న బంగారు బాల్యం కార్యక్రమం గురించి మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ద్వారా జిల్లా కలెక్టర్ ఈ సంస్థకు ప్రతిపాదనలు పంపించారు. ఈ కార్యక్రమ నేపథ్యం, లక్ష్యాలు, అమలు చేస్తున్న తీరు, క్రమంగా సాధిస్తున్న పురోగతిని స్కోచ్ సంస్థ ప్రతినిధులకు వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్ వివరించారు.

జిల్లాకు ప్రతిష్టాత్మకమైన ఈ అవార్డు వచ్చేలా ' బంగారు బాల్యం ' కార్యక్రమాన్ని అమలు చేస్తున్న కలెక్టర్‌ను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.

అభివృద్ధి పనులకు ఆమోదం



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ గోపురపు రాజ్యలక్ష్మి

ప్రజాశక్తి-చీమకుర్తి

స్థానిక మున్సిపల్ సమావేశం హాల్లో శనివారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం పలు అభివృద్ధి పనులను ఆమోదించింది. సమావేశానికి మున్సిపల్ చైర్ పర్సన్ గోపురం రాజ్యలక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రూ 2.20 కోట్లతో చీమకుర్తి పట్టణంలో డిఎంఎఫ్ నిధులతో చేపట్టే డ్రైనేజీ మరియు సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులకు సమావేశం ఆమోదం తెలిపింది. స్థానిక ఎన్ఎస్పీ కాలనీలోని నిర్మాణంలో ఉన్న ఆరోగ్య కేంద్రం పనులకు రూ.20 లక్షలతో టెండర్లు ఆమోదించారు. పనులను ఒక నెలలోపు పూర్తి చేయాలని పేర్కొన్నారు. స్థానిక హిందూ స్మశాన వాటిక రోడ్డు పక్కన రూ.10 లక్షలతో చేపట్టే డ్రైనేజీ కాలువ నిర్మాణ పనులకు ఆమోదం తెలిపారు. రూ.49 లక్షలతో చేపట్టే 15వ ఆర్థిక సంఘం నిధుల ప్రతిపాదన ఆమోదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బి.వెంకట్ రెడ్డి, మాణిక్యం, కౌన్సిలర్లు గొల్లపూడి రమాదేవి, గోరంట్ల అంజలి, తప్పేట బాబురావు, పి.గంగయ్య, శేషాద్రి, మున్సిపల్ కమిషనర్ వై.రామకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ వేలం ప్రకటన
గ్రామ పంచాయితీ కార్యాలయం-పెద్దదోర్నాల

ఆర్.ఓ.సి. నెంబర్. 08/2025 **తేది :28-03-2025**

ప్రకాశం జిల్లా పెద్దదోర్నాల మండలం పెద్దదోర్నాల గ్రామ పంచాయితీ, ఈ క్రింద తెలిపిన విధముగా బహిరంగ వేలం పాటలు తేదీ : 04-04-2025 శుక్రవారం ఉదయం 11.00 గంటలకు వేలం పాటలు జరుగును. 2025-2026 సంవత్సరమునకు పెద్దదోర్నాల గ్రామ పంచాయితీనకు చెందిన నేతాజీ మార్కెట్ కాంప్లెక్స్ రూముల వేలం పాటలు గ్రామ పంచాయితీ కార్యాలయము నందు జరుగును. నేతాజీ మార్కెట్ కాంప్లెక్స్ రూముల వేలం పాటలో పాల్గొనదలచినవారు రూ.1,00,000 అక్షరాల లక్ష రూపాయల విలువ గల సాల్వెన్సి ధృవపత్రం తహశిల్దార్ వారి వద్ద నుండి తీసుకొనవలయను. మిగిలిన వివరములు కార్యాలయము పనివేళల యందు అడిగి తెలుసుకొనవలయును.

వ.నెం	వివరములు	రూ. లు
1.	కేజీ రోడ్డు వైపున గల 1 నుంచి 5 వరకు మరియు 26 రూముకు	రూ. 25,000లు దరావత్తు చెల్లించవలెను
2.	6 నుంచి 16 వరకు రూములు లోపల షట్టర్లు గల రూములకు	రూ. 15,000లు దరావత్తు చెల్లించవలెను
3.	17 నుంచి 25వ రూములకు షట్టర్లు లేనివిగల రూములకు	రూ.10,000లు దరావత్తు చెల్లించవలెను

షరత్తులు :

1. గ్రామ పంచాయితీ నోటిఫికేషన్ ప్రకారము పాటలు జరుపబడును.
2. షరతులకు లోబడి వేలం పాటలలో పాల్గొనవలయును.
3. ఎటువంటి కారణము తెలుపకుండానే వేలం పాటను వాయుదా వేయుటకు పంచాయితీ కార్యదర్శి గారికి అధికారం కలదు.

శ్రీ నలగాటి శివ కోటేశ్వరరావు
పంచాయితీ కార్యదర్శి
గ్రామ పంచాయితీ కార్యాలయం, పెద్దదోర్నాల

ప్రజాశక్తి
3
ఆదివారం 30 మార్చి 2025



మాట్లాడుతున్న కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రఘురాం

పాస్టర్ ప్రవీణ్ మృతిపై విచారణ చేపట్టాలి

కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రఘురాం

ప్రజాశక్తి-మద్దిపాడు

పాస్టర్ ప్రవీణ్ కుమార్ మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రఘురాం అన్నారు. మండల కేంద్రమైన మద్దిపాడులో పాస్టర్ సుబ్బారావు అధ్యక్షతన పాస్టర్ల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రఘురాం మాట్లాడుతూ ప్రవీణ్ కుమార్ మృతిపై విచారణ జరిపి కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. ఈనెల 31వ తేదీన మద్దిపాడులో పాస్టర్ల సంఘం ఆధ్వర్యంలో శాంతి నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి క్రైస్తవులు, అభ్యుదయవాదులు, ప్రజానీకం హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఉబ్బ వెంకటేశ్వర్లు, సిఐటియు మండల కార్యదర్శి ఉబ్బ ఆదిలక్ష్మి, పాస్టర్లు ఎం.పాల్, యేసు రత్నం, జాన్, కిషోర్, జోషి పలువురు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పీడీ నారాయణ

గ్రూపు సభ్యుల సర్వే పూర్తి చేయాలి

ప్రజాశక్తి-కొత్తపట్నం

కొత్తపట్నం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో జరిగిన వివోఏ సమావేశంలో ముఖ్య అతిథిగా పీడీ నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం సహాయక సభ్యుల సర్వేను వేగవంతం చేయాలన్నారు. ప్రతి సభ్యురాలు యొక్క జీవన, ఆర్థిక, సామాజిక అంశాలు ఈ సర్వేలో ఉండాలన్నారు. ప్రతి గ్రూపునకు ఇస్తున్న రుణాలను సకాలంలో రికవరీ చేయాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఏపీఎం విజయ కుమారి, మండల సమైక్య అధ్యక్షురాలు వంగివరపు యేసమ్మ, సిసిలు రామారావు, సుధాకర్, ఝాన్సీ, విఓఏలు పాల్గొన్నారు.



ఎంపీ మాగుంటతో మాట్లాడుతున్న బూచేపల్లి

ఎంపీ మాగుంటను కలిసిన బూచేపల్లి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డిని దర్శి ఎమ్మెల్యే, వైసిపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఇటీవల బైపాస్ ఆపరేషన్ చేయించుకోవటంతో ఆయనను కలిసిన బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

అన్య పదార్థాలు లేకుండా చూడాలి

ప్రజాశక్తి-కొండపి

గ్రేడింగ్ చేసే సమయంలో పొగాకులో అన్య పదార్థాలు లేకుండా చూసి బేళ్లు కట్టాలని వేలం నిర్వహణ అధికారి జి.సునీల్ కుమార్ రైతులకు సూచించారు. శనివారం స్థానిక పొగాకు వేలం కేంద్రంలో వేలం సందర్భంగా రైతులకు సూచనలు సలహాలు చేశారు. అక్కచెరువుపాలెం, గోగినేనివారిపాలెం, పైడిపాడు గ్రామాలకు చెందిన రైతులు 469 బేళ్లను వేలానికి తీసుకొని వచ్చారు. అందులో 399 బేళ్లు కొనుగోలు అయ్యాయి.

'ముసి'పై నేల చప్టా నిర్మించాలి

సిపిఎం జిల్లా నాయకులు కేజీ మస్తాన్ వినతి



ఎంపీడీవోకు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-కొండపి

ముప్పవరం, లక్ష్మక్కపాలెం మధ్యలో ఉన్న ముసి ఏరుపై నేల చప్టా నిర్మించాలని సిపిఎం జిల్లా నాయకులు కేజీ మస్తాన్ విజ్ఞప్తి చేశారు. మార్చి 8 నుంచి 17 వరకు సిపిఎం ఆధ్వర్యంలో జరిగిన ప్రజా చైతన్య యాత్రలో వచ్చిన సమస్యలపై శనివారం కొండపి ఎంపీడీవో కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. అనంతరం ఎంఎ డీవోకు అర్జీ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముప్పవరం, మిట్టపాలెం, పెరిదేపి గ్రామాల ప్రజలు ఒంగోలు నుంచి టంగుటూరు మీదుగా కొండేపి రావడానికి సుమారు 40 కిలోమీటర్లు దూరం ఉంటుందని, అదే ఇక్కడ చప్టా నిర్మిస్తే 26 నుంచి 27 కిలోమీటర్లు మాత్రమే ఉంటుందన్నారు. పొందూరు నుంచి కొండపి చుట్టుపక్కల ఉన్న అనేక గ్రామాలకు ఈ రహదారి మార్గం చాలా సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. నీరు లేని సమయంలో ప్రజలు ఇరువైపులకు మోటారు వాహనాలు, ఆటోలు మీద ప్రయాణం చేసే పరిస్థితి ఉంటుందన్నారు. నీరువున్న సమయంలో కూడా ప్రయాణాలు చేసి ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితి ఉందన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ముప్పవరం, లక్ష్మక్కపాలెం మధ్యలో ముసిపై నేల చప్టా నిర్మించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు లక్కీ పోగు సుధాకర్, గడ్డం వందనం, సీదల్ల ఏడుకొండలు, ముప్పరాజు చిన్న బ్రహ్మయ్య, అంగలకుర్తి చిన్న బ్రహ్మయ్య పాల్గొన్నారు.

వైవి సుబ్బారెడ్డికి ఎంపీ మాగుంట పరామర్శ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులను ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి పరామర్శించారు. వై.వి సుబ్బారెడ్డి తల్లి పిచ్చమ్మ ఇటీవల మరణించటంతో ఒంగోలులోని వారి స్వగృహంలో వైవీ సుబ్బారెడ్డి, వైవి భద్రారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పిచ్చమ్మ చిత్రపటానికి ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, ఏఎంసీ మాజీ ఛైర్మన్ అయినాబత్తిన ఘన శ్యామ్, సూపర్ బజార్ మాజీ ఛైర్మన్ తాతా ప్రసాద్, చీమకుర్తి జడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు పాల్గొన్నారు.



పిచ్చమ్మకు నివాళులర్పిస్తున్న ఎంపి మాగుంట

జెపి చెరువులో దాహం కేకలు

తాగునీటి కోసం రోడ్డెక్కిన గ్రామస్తులు

ప్రజాశక్తి-రాచర్ల

రాచర్ల మండలం జేపీ చెరువు గ్రామస్తులు రోడ్డెక్కారు. గొంతు తడుపుకునేందుకు గుక్కెడు నీటి కోసం అలమటిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మండుటెండలో వీధుల్లోకి వచ్చి నిరసన వ్యక్తం చేశారు. తాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, వేసవికాలం దాహంతో గొంతులు ఎండుతున్నాయని వాపోయారు. గ్రామంలో నెలకొన్న నీటి సమస్యపై అనేకమార్లు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లగా 'నిధులు లేవు.. నేను ఏం చేయలేను' అని చేతులెత్తేశారని, అధికారులైనా స్పందించి గుక్కెడు తాగునీరు ఇచ్చి ఆదుకోవాలని గ్రామస్తులు మొరపెట్టుకుంటు న్నారు.



నిరుపయోగంగా ఉన్న బోరు

11 బోర్లు ఉన్నా..

జెపి చెరువు గ్రామంలో 4,500 నుంచి 5000 వరకు జనాభా ఉంది. గ్రామంలో మొత్తం 11 బోర్లు ఉండగా నాలుగు బోర్లలో మాత్రమే అరకొరగా నీరు వస్తుంది. మిగతా బోర్లు ఒట్టిపోయాయి. దీంతో తాగునీటి కోసం ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ మధ్యకాలంలో ఓవర్ హెడ్ ట్యాంకు కోసం బోరు వేసినప్పటికీ నీళ్లు పడలేదు. బోరు ఫెయిల్ అయి వృథాగా పడి ఉంది. గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం ఈ మధ్యకాలంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ప్రత్యేక నిధులు కేటాయించి గ్రామానికి మూడు కిలోమీటర్ల దూరంలో గల రామన్న కత్తువ ప్రాజెక్టు దిగువన రెండు బోర్లు నిర్మించారు. అధికారులు వెంటనే స్పందించి వాటికి విద్యుత్ కనెక్షన్లు ఇచ్చి అక్కడి నుంచి గ్రామానికి నీటిని సరఫరా చేయాలని గ్రామానికి చెందిన రైతు పగిడి సుధాకర్‌రెడ్డి అధికారులకు విజ్ఞప్తి చేశారు.

సూక్ష్మ రుణ ప్రణాళికపై సమావేశం

ప్రజాశక్తి-పంగులూరు

2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి డ్వాక్రా గ్రూపు మహిళల జీవనోపాదుల సూక్ష్మ రుణ ప్రణాళికపై స్థానిక స్త్రీ శక్తి భవన్‌లో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిఎం జ్యోతి ప్రసాద్ మాట్లాడుతూ డ్వాక్రా మహిళల జీవనోపాదుల సూక్ష్మ రుణ ప్రణాళికను తయారు చేసేందుకు ప్రభుత్వం యాప్‌ను ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. ఆ యాప్ ద్వారా రాబోయే ఏడాది కాలనికి సంబంధించి ప్రతి కుటుంబంలోని కుటుంబ సభ్యుల ఆదాయ వివరాలను పొందుపరచాలన్నారు. అందు కోసం ప్రతి ఐదు డ్వాక్రా గ్రూపులకు ఓ యానిమినేటర్‌ను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఆ యానిమినేటర్లు ఏప్రిల్ 4 నుంచి సర్వేను ప్రారంభించాలన్నారు. ఈ సర్వేకు ముందుగా గ్రామైక్య సంఘం సమావేశం నిర్వహించాలన్నారు. స్త్రీ నిధి మేనేజర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళలు జీవనోపాదులు పెంచుకునేందుకు ప్రతి ఒక్కరూ కషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిసిలు సాల్మన్, చంద్రశేఖర్, సురేష్ , విఓఎలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎపిఎం జ్యోతి ప్రసాద్



మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ బ్రహ్మనాయుడు

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి-తర్లుపాడు

కుటుంబ కలహాల నేపథ్యంలో పురుగుల మందు తాగి చికిత్స పొందుతున్న వ్యక్తి మృ తి చెందిన సంఘటన మండలంలోని తుమ్మల చెరువు గ్రామంలో శని వారం జరిగింది. పోలీ సులు తెలిపిన వివరాల మేరకు.. శ్రీశైలానికి చెందిన పఠాన్ మదార్ వలి(39)కి తుమ్మలచెరువుకు చెందిన కాశింబికి 14 సంవత్సరాల క్రితం జరిగింది. మదార్‌వలి తరచూ మద్యం తాగి భార్య తో గొడవ పడుతుండేవాడు. ఈ నేపథ్యంలో నాలుగు సంవత్సరాల క్రితం భార్య భర్తలు ఇరువురూ, తుమ్మలచెరువు గ్రామానికి వచ్చి, కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. గత కొన్ని రోజులుగా మదార్‌వలి తన భార్యతో తన స్వగ్రామమైన శ్రీశైలానికి వెళ్లిపోదామని చెబుతుండేవాడు. అక్కడికి వెళ్తే మద్యా నికి మరింత బానిస అవుతావని, తాను రానని భార్య కాశింబి చెప్పింది. దీంతో మనస్థాపం చెందిన మదార్‌వలి మార్చి 24వ తేదీ పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మదార్‌వలి వైద్యం నిమిత్తం ఒంగోల్ రిమ్స్ హాస్పిటల్‌కు తరలించగా, చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి బ్రహ్మనాయుడు తెలిపారు.

గాయపడిన మహిళ మృతి

ప్రజాశక్తి-పంగులూరు



సులోచన (ఫైల్)

మండల పరిధిలోని అలవలపాడు సమీపంలో ఈ నెల 19న జరిగిన ఆటో ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కొమ్ము సులోచన(65) శనివారం మృతిచెందారు. ముప్పవరం నుంచి రావినూతలకు మిర్చి కూలీలను తీసుకెళ్తున్న ఆటో అలవలపాడు సమీపంలో జాతీయ రహదారిపై సిమెంట్ దిమ్మను ఢీకొని బోల్తా కొట్టిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో ముఠా మేస్త్రి షేక్ అషీర్ బి అక్కడికక్కడే మరణించారు. ఐదుగురు కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను గుంటూరు వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కొమ్ము సులోచన మృతిచెందింది. పోస్టు మార్టం అనంతరం సులోచన మతదేహాన్ని ముప్పవరం గ్రామానికి తీసుకొచ్చారు. సులోచన మృతదేహాన్ని టిడిపి మండల అధ్యక్షుడు రావూరి రమేష్ బాబు, నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు, వలపర్ల భాస్కరరావు సందర్శించి నివాళులర్పించారు.

చెట్టుపై నుంచి పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-చెరుకుపల్లి

తాటి ఆకుల కోసం చెట్టు ఎక్కి కాలు జారిపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఆళ్లవారిపాలెంలో జరిగింది. గ్రామానికి చెందిన సుంకర నాగరాజు(40) శనివారం ఉదయం తాటి కొమ్మల కోసం చెట్టు ఎక్కి కాలుజారి కింద పడడంతో మృతి చెందాడు. మృతుడు అవివాహితుడు. తల్లి లచ్చమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపారు. మృతదేహాన్ని రేపల్లె ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

వైసీపీ గ్రామ కమిటీలు ఎంపిక

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

కొత్తపట్నం మండలంలో పలు గ్రామాలకు వైసీపీ కమిటీలను నియమించింది. శనివారం ఒంగోలులోని పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఈ ఎన్నిక నిర్వహించారు. గుండమాల వైసీపీ అధ్యక్షుడిగా పిన్ని వారి పాలెంకు చెందిన గొల్ల పోతు వెంకటేశ్వర్లును నియమించగా, మోటుమాల గ్రామ పార్టీ అధ్యక్షుడుగా కోడూరు వెంకటరెడ్డి, యూత్ అధ్యక్షుడిగా పురిని వెంకట రంగాలను నియమించారు. పాదర్తి గ్రామ పార్టీ అధ్యక్షుడుగా పాలేటి ఆంజనేయులును నియమించారు. మూడు గ్రామాల గ్రామ కమిటీలు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ కార్యకర్తలకు అందరికీ అందుబాటులో ఉండాలని నాయకులు సూచించారు. కార్యక్రమంలో ఆ పార్టీ అధ్యక్షులు, కొత్తపట్నం ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి, ప్రకాశం జిల్లా మాజీ వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ ఆళ్ల రవీంద్రా రెడ్డి, మండల వైసీపీ సెక్రటరీ గాలి ముసలా రెడ్డి పాల్గొన్నారు.



చెప్పుల కోసం నగదు అందజేస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

మానవత్వం చాటుకున్న చీరాల ఎమ్మెల్యే కొండయ్య

- యాచకులకు చెప్పులు కొనిచ్చిన వైనం

ప్రజాశక్తి - చీరాల

చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య తన మానవత్వాన్ని చాటుకున్నారు. టిడిపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక వాడరేవు సెంటర్‌లో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ ముగించుకొని ఎమ్మెల్యే కారు ఎక్కే సమయంలో పలువురు యాచక మహిళలు తమ చంటి బిడ్డలతో మండుటెండలో కాళ్ళకు చెప్పులు లేకుండా తిరగటాన్ని ఎమ్మెల్యే చూసి చలించిపోయారు. వెంటనే వారిని పిలిచి తన డబ్బులతో చెప్పులు కొనిపించారు. యాచకులపై ఎమ్మెల్యే కొండయ్య చూపించిన ప్రేమ, ఆప్యాయతల పట్ల టిడిపి నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీకి జప్తుకు నోటీసు అందజేత

ప్రజాశక్తి - బాపట్ల

బాపట్ల ఎడ్యుకేషన సొసైటీకి మున్సిపల్ అధికారులు శనివారం జప్తు నోటీసు అందజేశారు. బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ నిర్వహిస్తున్న బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల, పాలిటెక్నిక్ ,ఫార్మసీ, మహిళా ఇంజినీరింగ్, ఆర్ట్స్ కళాశాల, పబ్లిక్ స్కూల్, భవనాలతో పాటు వసతి గహాల భవనాలకు పురపాలక సంఘానికి చెల్లించాల్సిన పన్నులు మూడు రోజుల్లో చెల్లించాలని కోరుతూ జప్తు నోటీసులు అందజేశారు. కోట్లాది రూపాయల పన్నుల బకాయిలు మూడు రోజుల్లో బాపట్ల పురపాలక సంఘానికి చెల్లించకపోతే జప్తు చేస్తామని ఆ నోటీసులో పేర్కొన్నారు.



గ్రాడ్యుయేషన్ డేలో చిన్నారులు

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి - చీరాల

విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందిస్తూ వారిని భావి పౌరులుగా తీర్చి దిద్దడమే సెయింట్ ఆన్స ఇంగ్లీష్ మీడియం స్కూల్ లక్ష్యమని స్కూల్ ప్రిన్సిపల్ సిస్టర్ జీనా జెవియార్ తెలిపారు. స్థానిక సెయింట్ ఆన్స స్కూల్ ఆవరణంలో 2024-2025 సంవత్సరాని సంబంధించిన కిండర్ గార్టెన్ గ్రాడ్యుయేషన్ సెర్మనీ వేడుకలను ప్రిన్సిపల్ సిస్టర్ జీనా జెవిఆర్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజయవాడ సెయింట్ ఆన్స ప్రొవింషెల్ సిస్టర్ యాన్స లిన్, సిస్టర్ దెరిస్సా, సిస్టర్ రజని, విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది కస్తూరి నాథ్ మాట్లాడుతూ 1985లో స్కూల్‌ను స్థాపించనప్పటి నుంచి అనేక విద్యార్థులను ఉన్నత ఉద్యోగాల వైపు తీర్చిదిద్దిన ఘనత సెయింట్ ఆన్స ఇంగ్లీష్ మీడియం స్కూల్ దేనని, అందులో ఎలాంటి సందేహం లేదని తెలిపారు. తాను కూడా ఇదే స్కూల్‌లో చదివి ప్రస్తుతం అడ్వకేట్ వత్తిలో కొన సాగుతున్నట్లు తెలిపారు. .ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కతిక నత్యాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ సిస్టర్ ట్రిసా, స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి -వేమూరు

మండల కేంద్రమైన వేమూరు, అమర్తలూరు మండలం కూచిపూడి గ్రామంలో టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేమూరు ఎమ్మెల్యే ఆనంద బాబు పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 43 ఏళ్లుగా తెలుగు ప్రజలు తమ గుండెల్లో పెట్టుకున్న పార్టీ టిడిపి అని తెలిపారు. అలాగే భట్టిప్రోలులో టిడిపి నాయకులు తూనుగుంట్ల సాయిబాబా, బట్టు మల్లికార్జునరావు ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ వద్దన్నున్న ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐలవరంలో మాచర్ల నాగరాజు ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో టిడిపి నాయకులు, కార్యర్తలు పాల్గొన్నారు.

చీరాల : తన మౌనాన్ని బలహీనతగా చూడొద్దని ఎమ్మెల్యే ఎంఎం.కొండయ్య తన ప్రత్యర్థులను హెచ్చరించారు. స్థానిక ప్రగడ కోటయ్య విగ్రహం వద్ద పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన టిడిపి జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను తొలిసారి చీరాల వచ్చిన రోజు ఇదే సెంటర్లో అప్పట్లో అధికారంలో ఉన్న వాళ్లు తన ప్లెక్సీలు పెట్టనివ్వలేదని తెలిపారు. తనను కనీసం మాట్లాడనీయకుండా అడ్డుపడ్డారని తెలిపారు. వాళ్లు ఇప్పుడేమయ్యారని ప్రశ్నించారు. కాలం ఎప్పుడూ ఒకేలా ఉండన్నారు.అన్ని వర్గాల ప్రజలు తనను ఆదరించారని, నియోజకవర్గ అభివద్ధికి ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తారనని చెప్పారు. తెలుగుదేశం పార్టీ చీరాల నియోజకవర్గ అభివద్ధికి అహర్నిశలు కషి చేస్తుందని ఆదిశగానే అసెంబ్లీలో హార్బర్, పర్యాటక రంగం, తాగునీటి సమస్యలు ఇతర విషయాలపై చర్చించినట్లు ఆయన గుర్తు చేశారు.కుందేరు ఆక్రమణ పై పూర్తిగా ఆరా తీస్తున్నామని త్వరలో ఆ సమస్య కూడా పరిష్కారం అవుతుందన్నారు. అనంతరం పలు వార్డులలో ఏర్పాటు చేసిన టిడిపి జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు గజవల్లి శ్రీనివాసరావు, కౌతవరపు జనార్ధనరావు, కౌన్సిలర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అద్దంకి : టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి పట్టణ అధ్యక్షులు చిన్ని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రాజీవ్ కాలనీలో పార్టీ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించారు. పట్టణంలోని నర్రావానిపాలెం, కాకానిపాలెం, దామవారిపాలెంలో టిడిపి నాయకులు మిఠాయిలు పంచి పెట్టారు. కాకానిపాలెంలో నందమూరి కళాపరిషత్ అధ్యక్షుడు మన్నం త్రిమూర్తులు అధ్యక్షతన అవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. వేలమూరిపాడు గ్రామానికి చెందిన మూగ మహిళ ఓర్సు బిందుకు నందమూరి కళాపరిషత్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్‌ను అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో టిడిపి బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నాగినేని రామకష్ణ, సంధి రెడ్డి రమేష్, కాకాని లక్ష్మీ నాగేశ్వరమ్మ, మురకొండ శ్రీధర్, షేక్ ఖాసిం, కాకాని హరిబాబు, గోవాడ శ్రీకాంత్, చేబ్రోలు వెంకటసుబ్బయ్య, నర్రా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



వేమూరులో జండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

ఇంకొల్లు : టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు వలేరు మార్కు, మహిళా నాయకులు రావిపాటి సంధ్య, కందిమళ్ళ అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఇంకొల్లు నాగుల చెరువు కట్ట వద్ద ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహానికి మహిళలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

కొల్లూరు : టిడిపి మండల అధ్యక్షుడు మైనేని మురళీకష్ణ ఆధ్వర్యంలో టిడిపి 3వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా కొల్లూరు పోలీస్ స్టేషన్ వద్ద నున్న నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కొల్లూరు బస్టాండ్ సెంటర్ మజ్జిగ చలివేంద్రాన్ని మురళీకష్ణ చేతుల మీదుగా ప్రారంభించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

చెరుకుపల్లి : టిడిపి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాలలో పార్టీ జెండాలను నాయకులు ఆవిష్కరించారు. చెరుకుపల్లి సంత బజార్ వద్ద నూతనంగా పార్టీ దిమ్మెను నిర్మించి జెండా ఆవిష్కరించారు. ఎన్‌టిఆర్ చిత్రపటానికి నివాళు లర్పించారు. కావూరు, గూడవల్లి, నడింపల్లి గ్రామాలలోని ఎన్‌టిఆర్ విగ్రహాలకు పూలమాలలతో ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మల్లాది రామకష్ణ, ఎంఆర్‌కె.మూర్తి, దివి రాంబాబు, నాగుల పున్నారావు పాల్గొన్నారు.

కారంచేడు : టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల పరిధిలోని స్వర్ణ, కారంచేడు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు తిరుమల శెట్టి శ్రీహరి , చిన్న నారాయణ, కారంచేడు గ్రామ సర్పంచి బాలిగ శివ పార్వతి, ఎంపిటిసి శేషరత్నం, టిడిపి నాయకులు నల్లగొర్ల శ్రీరాములు, దగ్గుబాటి చౌదరి, చాగంటి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



చీరాలలో జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

పర్చూరు : టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక టిడిపి కార్యాలయంలో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా బొమ్మల సెంటర్‌లో నున్న ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు షేక్ షంషుద్దీన్, కోడూరి శేష బ్రహ్మాచారి, డి. రాము, షేక్ గౌస్ బాషా, ఎన్.కిషోర్, వి.అబ్రహం ,ఎం.సురేష్, గిరి, షేక్ హుస్సేన్, కె.కష్ణ, రామకష్ణ, సాంబశివరావు, కె. శివ, జి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పంగులూరు : టిడిపి 43వ ఆవిర్భావ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పంగులూరు, ముప్పవరం, రేణింగవరం గ్రామాల్లో టిడిపి నాయకులు ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలుల వేసి నివాళు లర్పించారు. అనంతరం టిడిపి జెండాలను ఆవిష్కరిం చారు. ఆయా కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు రావూరి రమేష్ బాబు, నాయకులు మేడ సుబ్బారావు, జాగర్లమూడి సుబ్బారావు , చిలుకూరి నాగేశ్వరరావు, బాచిన చౌదరి బాబు, కుక్క పల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, అల్లం లేని బ్రహ్మానంద స్వామి, వలపర్ల సుబ్బారావు, గరిమిడి జగన్మోహన్‌రావు, బోరెడ్డి ఓబుల్ రెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సంతమాగులూరు : సంతమాగులూరు, పుట్టా వారి పాలెం, మిన్నే కల్లు, ఏల్చూరు, కుందుర్రు, వెల్లలచెరువు గ్రామాలలో టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పుట్టా వారి పాలెం అడ్డ రోడ్డు జంక్షన్ వద సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు సన్నెబోయిన గురు యాదవ్, మాజీ ఎంపిపి సన్నెబోయిన ఏడుకొండలు ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

భూసార పరీక్షలు చేయించుకోవాలి

ప్రజాశక్తి - బాపట్ల



శిక్షణకు హాజరైన రైతులు

నాణ్యమైన ఆహార ఉత్పత్తులు, అధిక దిగు బడులు సాధించేందుకు రైతులు క్రమం తప్పకుండా భూసార పరీక్షలు చేయించ ుకోవాలని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ పి. ప్రసూన రాణి తెలిపారు. బాపట్ల వ్యవసాయ కళాశాలలో ఐసిఎఆర్ ఎస్‌సి సబ్ ప్లాన్‌లో భాగంగా మతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నేలల ఆరోగ్యం, పునరుజ్జీవం, భూసార ఆవశ్యకతలపై రైతులకు శిక్షణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసూన రాణి వ్యవసాయ ఉత్పత్తుల సాధనకు రైతులు పాటించాల్సిన వ్యవసాయ పద్ధతుల గురించి వివరించారు .ప్రొఫెసర్ సువర్ణ లేత మాట్లాడుతూ రైతులకు భూసార సమస్యలపై మెళకువలను తెలియజేశారు. జీవన ఎరువుల వినియోగం, భూమిలో పోషక యాజమాన్యం, పైరుకు పచ్చిరొట్ట ఆవశ్యకత గురించి రైతులకు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఎం.లత, కె.హేమ, పి. మోహనరావు, కె.నాన్సీ, జాస్మిన్, జమ్ములపాలెం, రేటూరు అప్పాపురం, కంకటపాలెం బాపట్ల ప్రాంతాల నుంచి ఎంపిక చేసిన రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి- భట్టిప్రోలు



అవగాహన కల్పిస్తున్న బట్ల పెనమర్తి నగేష్

ప్రముఖ మనోవిజ్ఞాన శాస్త్రవేత్త మరియు మోటివేషనల్ స్పీకర్ భట్లపెనుమర్తి నగేష్ స్థానిక విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌ను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్ఫూర్తిదాయకమైన అంశాలను వివరించారు. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాలను ఎలా నిర్దేశించుకోవాలి, వాటిని సాధించడానికి ఎలాంటి ప్రయత్నాలు చేయాలి అనే విషయాలపై విలువైన సూచనలు చేశారు. ఒత్తిడిని ఎలా అధిగమించాలి, ఆత్మవిశ్వాసాన్ని ఎలా పెంపొందించుకోవాలి అనే అంశాలను సులభమైన ఉదాహరణలతో వివరించారు. ఆయన మాటలు విద్యార్థుల్లో నూతనోత్తేజాన్ని నింపాయి. విద్యార్థులు తమలోని అంతర్గత శక్తిని గుర్తెరిగి, నిరంతర ప్రయత్నంతో ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. ప్రతి ఒక్కరి లోనూ ప్రత్యేకమైన టాలెంట్ ఉంటుందని, దానిని గుర్తించి సరైన మార్గంలో నడిస్తే విజయం సాధించడం ఖాయమన్నారు. పాఠశాల కరస్పాండెంట్ వెంకట్రావు , ప్రధానోపాధ్యాయులు ఫణి పార్ధ సారధి మాట్లాడుతూ నగేష్ భట్లపెనుమర్తి తమ విలువైన సమయాన్ని తమ విద్యార్థుల కోసం కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి టీడీపీ లక్ష్యం

మంత్రి స్వామి, మారిటైం బోర్డు చైర్మన్ సత్య

ఘనంగా పార్టీ ఆవిర్భావ వేడుకలు

ప్రజాశక్తి-టంగుటూరు

సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా టీడీపీ ఆవిర్భవించిందని మంత్రి స్వామి, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య అన్నారు. టీడీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తూర్పు నాయుడుపాలెంలోని ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి, దామచర్ల సత్య మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం టీడీపీ ఆవిర్భవించిందన్నారు. పార్టీ స్థాపనతో అన్న ఎన్టీఆర్ సమాజంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికారన్నారు. 43 ఏళ్ల నుంచి ఎన్నో ఆటు పోట్లు ఎదుర్కొని పార్టీ నిలబడిందంటే అది కార్యకర్తల త్యాగ ఫలమేనన్నారు. ఈ కార్యక్రమంలో నాయుడుపాలెం సర్పంచి తల్లపనేని రవికుమార్, ఉప సర్పంచి డాలు వెంకటరావు పాల్గొన్నారు. టంగుటూరు బస్టాండు సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మెన్ దామచర్ల సత్యా పూల మాలలు వేసి నివాళులర్పించారు. టంగుటూరు టీడీపీ అధ్యక్షుడు కామని విజయకుమార్, టంగుటూరు మాజీ సర్పంచి బెల్లం జయంతి బాబు, సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. స్వర్గీయ పోతుల చెంచయ్య విగ్రహం వద్ద అంగాళ పరమేశ్వరి దేవస్థానం వారు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు ప్రారంభించి మజ్జిగ పంపిణీ చేశారు. జమ్ములపాలెంలో టిడిపి నాయకులు మక్కెన వెంకటరావు టిడిపి జండా ఆవిష్కరించి, అన్నదానం చేశారు. జయవరంలో టిడిపి నాయకులు యరమోసు సుధాకరబాబు జెండా ఆవిష్కరించారు. ఎం.నిడమలూరు టీడీపీ అధ్యక్షుడు కాకుమాని శ్రీకాంత్ ఆధ్వర్యంలో, కొణిజేడులో రామా గోపి, కందులూరులో దామచర్ల బసవయ్య ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

జరుగుమల్లిలో..

మండల కేంద్రమైన జరుగుమల్లిలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మెన్ దామచర్ల సత్యా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగు దేశం పార్టీ జండా ఎగుర వేసి ఎన్టీఆర్‌కు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు దగ్గుమాట సుబ్బారెడ్డి, కొండూరి ప్రవాంత రెడ్డి గజ మాలతో దామచర్ల సత్యాని సత్కరించారు. ఈ కార్యక్రమంలో జరుగుమల్లి మండల తెలుగుదేశం పార్టీ అద్యక్షులు పోకూరి రవీంద్రబాబు, తెలుగు రైతు ఉపాధ్యక్షులు పోటు శ్రీనివాస మురళి, సీనియర్ నాయకులు దగ్గుమాటి సుబ్బారెడ్డి, టీడీపీ ప్రధాన కార్యదర్శి నరాల సోమయ్య పాల్గొన్నారు.



ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులుకు నివాళులర్పిస్తున్న మంత్రి స్వామి, సత్య

పొన్నలూరు: స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మంత్రి స్వామి ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు, మండవ పుల్లయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోని అధికారం చేపట్టిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. తెలుగువారు ఎక్కడున్నా నెంబర్ వన్‌గా ఉండాలన్నదే చంద్రబాబు, టిడిపి సిద్ధాంతమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు, ఉపాధ్యక్షుడు తానికొండ మహేంద్ర, మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ పల్లపోతు ప్రసాద్, మాజీ మండల అధ్యక్షుడు మండవ ప్రసాద్, అగ్రహారం సర్పంచ్ చిన్న మస్తాన్, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

శింగరాయకొండ: ప్రతి కార్యకర్తకు అండగా ఉండడమే లక్ష్యంగా పని చేస్తున్నామని రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య అన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శింగరాయకొండలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి కేకును కట్ చేసిన అనంతరం ఆయన సభలో మాట్లాడుతూ టీడీపీని అధికారంలో తీసుకురావడానికి కార్యకర్తలు రాత్రింబవళ్లు జెండా పట్టుకుని ఎంతో కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వేల్పుల సింగయ్య, చీమకుర్తి కృష్ణ, మించల బ్రహ్మయ్య, కూనపురెడ్డి వెంకటసుబ్బారావు, సన్నె బోయిన శ్రీనివాసులు నాయుడు, చిగురుపాటి శేషగిరి, సుదర్శి ప్రసాద్ రావు, శీలం సుబ్రహ్మణ్యం, పాకల సర్పంచ్ సైకం చంద్రశేఖర్, కనిగిరి వెంకటేశ్వర్లు, పి.శ్రీనివాసరావు, ఇమ్మడిశెట్టి రామారావు తదితరులు ఉన్నారు.

కొండపి: కొండపిలో జరిగిన కార్యక్రమంలో మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య ఎన్టీఆర్, దామచర్ల విగ్రహాలకు నివాళులు అర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాలలో టీడీపీ నాయకులు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ జి.రామయ్యచౌదరి పాల్గొన్నారు.

ముండ్లమూరు: దర్శి మండలంలోని శంకరాపురం నుంచి ముండ్లమూరు వరకు కార్లతో ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల అభివృద్ధికి టీడీపీ కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మండల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు, మాజీ పార్టీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీనివాసరావు, వరగాని పౌలు కొక్కెర నాగరాజు, సర్పంచులు కూరపాటి నారాయణస్వామి, చిమ్మిరి ప్రసాదు, గజ్జల సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మద్దిపాడు: మద్దిపాడులో జరిగిన టీడీపీ ఆవిర్భావ వేడుకల్లో ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు, ఉప్పుగుండూరి నాగేశ్వరావు, ఎంపీటీసీ అద్దేపల్లి దుర్గాభవాని, సర్పంచులు, మండల శివానంద రావు, కాకర్ల విజయ్, నాయకులు పాటిబండ్ల అజయ్ కుమార్, దేవబత్తిని ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయ్ కుమార్



అన్నదానం చేస్తున్న దామచర్ల సత్య

ముస్లిములకు ఎమ్మెల్యే బిఎన్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి-చీమకుర్తి

ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఒంగోలులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చీమకుర్తి ముస్లింలు ఎమ్మెల్యే విజయ్ కుమార్‌ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు ముస్లింల పవిత్ర స్థలం మక్కా నుంచి తెచ్చిన జంజం నీటిని, ఖర్జూరాలను అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ రంజాన్ మాసం ఎంతో పవిత్రమైందని, ముస్లింలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ మాజీ సభ్యులు ఎస్‌కె అహమ్మద్ భాష, ముస్లిం యూత్ ఫోర్సు అధ్యక్షుడు ఎస్కే రఫీ, నాయకులు ఎస్.కె అప్సలేహ, షేక్ జిలాని, అమానుల్లా, కరీం, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను కలిసిన ముస్లిం నాయకులు

సమాఖ్య స్ఫూర్తికి మోడీ విఘాతం

ప్రజాశక్తి-కొండపి: సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా ప్రధాని నరేంద్ర మోడీ వ్యవహరిస్తున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ అన్నారు. స్థానిక పొదిలి రోడ్డులోని సిపిఐ కార్యాలయంలో శనివారం ఆ పార్టీ మండల కార్యదర్శి ఆర్ లక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన నియోజకవర్గ సమావేశంలో ఎంఎల్ నారాయణ పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను హరిస్తుందని విమర్శించారు. పేదలకు నివేశన స్థలాలు ఇవ్వాలని సిపిఐ ఆధ్వర్యంలో ఏప్రిల్ 10న కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, దీనికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ హాజరు అవుతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు జి.బాలకోటయ్య, వై.ప్రభాకర్, బాలాజీ రెడ్డి, గులాం పాల్గొన్నారు.

ఉగాది పురస్కారాలకు ఎంపిక

తేళ్ల అరుణ, అంకమ్మరావులకు పలువురు అభినందనలు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

రాష్ట్ర ప్రభుత్వం అందించే ఉగాది సాహితీ పురస్కారాలకు ఈ ఏడాది ప్రకాశం జిల్లా నుంచి నరసం (నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం) గౌరవాధ్యక్షురాలు తేళ్ల అరుణ, కళామిత్ర మండలి (తెలుగు లోగిలి) జాతీయ అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మ రావులు ఎంపిక కావడం సంతోషదాయకం అని నరసం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మరియు కళామిత్ర మండలి ప్రధాన కార్యదర్శి సింహాద్రి జ్యోతిర్మయి ఒక ప్రకటనలో తెలిపారు. నిరంతర సాహితీ సేవలతో అంకమ్మ రావు, సాహితీ, సమాజసేవలతో అరుణ చేస్తున్న కృషికి ప్రభుత్వ గుర్తింపు, పురస్కారం లభించటం ముదావహమని ఆమె పేర్కొన్నారు. విశ్వావసు ఉగాది సందర్భంగా ఆదివారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు చేతుల మీదుగా పురస్కారాలు అందుకోనున్న వీరిరువురికి నాగభైరవ సాహితీ పీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ, డా.భూసురపల్లి వెంకటేశ్వర్లు, శ్రీ కృష్ణ దేవరాయ సాహితీ సంస్థ అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు, మాజీ ఎంపిపి నాళం నరసమ్మ, నరసం కోశాధికారి బీరం అరుణ, జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ మున్నంగి, ఉపాధ్యక్షురాలు మారేపల్లి సూర్యకుమారి, యు.వి.రత్నం, నెమ్మాని సీతారామమూర్తి, కె.బాలకోటయ్య, ఓరుగంటి ప్రసాద్ అభినందనలు తెలిపారు.



తేళ్ల అరుణ



అంకమ్మరావు



ఝాన్సీరాణికి నివాళులర్పిస్తున్న ఎంపీ మాగుంట

కండే ఝాన్సీరాణి మృతి బాధాకరం

మాగుంట శ్రీనివాసులు రెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు

అందరినీ ఆప్యాయంగా పలకరించే కండే ఝాన్సీరాణి మృతి తనను ఎంతగానో బాధించిందని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. పిడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్, డిసిసిబి రాష్ట్ర ఎస్‌సి, ఎస్‌టి ఫోరం మాజీ కన్వీనర్ కండే శ్రీనివాసులు భార్య ఝాన్సీరాణి ఇటీవల మృతి చెందిన సంగతి తెలిసిందే. శనివారం ఒంగోలు నగర పరిధిలోని త్రోవగుంటలోని కండే శ్రీనివాసులు స్వగృహంలో ఝాన్సీరాణి చిత్రపటానికి ఎంపి మాగుంట పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ కండే శ్రీనివాసులు కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ అయినాబత్తిన ఘనశ్యాం, సూపర్ బజార్ మాజీ చైర్మన్ తాతా ప్రసాద్, పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం, చీమకుర్తి జడ్పిటిసి వేమా శ్రీనివాస రావు, అయినాబత్తిన కృష్ణారావు, 50 డివిజన్ కార్పొరేటర్ అంబటి ప్రసాద్ రావు, కొండపి నియోజకవర్గ సమన్వయకర్త శ్రీపతి సతీష్, టిడిపి ఒకటో డివిజన్ అధ్యక్షులు యర్రంనేని లక్ష్మీనారాయణ, మండవ రాఘవరావు, విశ్రాంత ఎంఈవో జొన్నాడ సామ్యేల్ కండే బాబురావు, మాజీ కౌన్సిలర్ కట్టా సుధాకర్, పాలేటి సురేంద్ర, కండే శ్రీనివాసులు కుమార్తె నీలిమారాణి పాల్గొన్నారు.

నేడు 'స్వరరాగ గంగా ప్రవాహం'

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

తెలుగు సంవత్సరాది ఉగాది, రంజాన్ పర్వదినాలను పురస్కరించుకుని ఆదివారం స్వరరాగ గంగా ప్రవాహం పేరుతో సాంస్కృతిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో కళా రంగంలో అనుభవజ్ఞులైన పలువురు అధ్యాపకులు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం సాయంత్రం 6 గంటలకు ఒంగోలు సివిఎన్ రీడింగ్ రూమ్ ప్రాంగణంలో జరుగుతుందన్నారు. జిల్లా విద్యాధికారి అత్తోట కిరణ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్న ఈ కార్యక్రమంలో యూఎస్ బాలాజీ, టి.బాలాజీ, సంజయ్, డివి, వెంకట్, రమణమూర్తి, భాను ప్రతాప్, జయరాజ్, రాజకుమారి, స్వర్ణలత, షకీల, శైలజ (చిత్ర), సుహాసిని తదితరులు పాల్గొంటారని వారు పేర్కొన్నారు.

రేపు ఆర్‌ఆర్‌బి పరీక్షపై అవగాహన

ప్రజాశక్తి-శింగరాయకొండ

పాకల ఉన్నత పాఠశాలలో ఈ నెల 31న ఆర్‌ఆర్‌బి గ్రూప్-డి పరీక్షపై అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు హెచ్‌ఎం డివిఎస్ ప్రసాద్ తెలిపారు. ఉలిచి కోటేశ్వరరావు, ఉలిచి రామారావు గార్ల సౌజన్యంతో జరిగే ఈ అవగాహన సదస్సును నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కార్య నిర్వాహకులు, వ్యాయామ ఉపాధ్యాయులు హజరత్తయ్య కోరారు. పోటీ ప్రపంచంలో ఉద్యోగం సాధించాలంటే కత్తిమీద సాము లాగా మారిందని, ఈ నేపథ్యంలో గ్రామీణ ప్రాంతంలోని నిరుద్యోగుల కోసం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం విద్యార్థులకు ఉచితంగా మెటీరియల్ అందజేయనున్నట్లు వారు తెలిపారు.

ఆప్కో వస్త్రాలపై 30 శాతం తగ్గింపు

ప్రజాశక్తి -ఒంగోలు కలెక్టరేట్

ఉగాది, రంజాన్ పండుగలను పురస్కరించుకొని అన్ని రకాల ఆప్కో చేనేత వస్త్రాలపై 30 శాతం ప్రత్యేక తగ్గింపును అందిస్తున్నట్లు ఆప్కో ఒంగోలు మేనేజర్ పి.వరోధిని తెలిపారు. కొన్ని రకాల చేనేత వస్త్రాలపై 50 శాతం ఇస్తున్నామన్నారు. వెకటగిరి, మాధవరం, రాజమండ్రి, బందరు, చీరాల, ఉప్పాడ, చీరలు, ధోవతులు, దుప్పట్లు, లుంగీలు, షర్టింగ్, టవల్స్ వంటి చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి చేనేత పరిశ్రమను ప్రోత్సహించాలని కోరారు. ఒంగోలు ట్రంక్ రోడ్డు షోరూమ్‌తో పాటు జిల్లా ప్రజలందరూ వారి సమీపంలో ఆప్కో విక్రయశాలలను సందర్శించి ఇస్తున్న రాయితీలను వినియోగించుకోవాలని ఆమె కోరారు.

నేడు కలెక్టరేట్ వద్ద ఉగాది వేడుకలు

ప్రజాశక్తి- బాపట్ల జిల్లా

జిల్లాలో శ్రీ విశ్వావసు నామ తెలుగు సంవత్సర ఉగాది ఉత్సవాలు కలెక్టర్ కార్యాలయం ఎదురు గల ఎపి హెచ్ఆర్‌డి సమావేశ మందిరంలో ఆదివారం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ జె వెంకట మురళి ఒక ప్రకటనలో తెలిపారు. ఉగాది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు పూర్తి చేయాలని తెలిపారు. తెలుగుదనం ఉట్టిపడేలా ఆడిటోరియంను తీర్చిదిద్దడంతోపాటు మామిడి తోరణాలు, అరటి బోదెలు, రంగవల్లులు తదితర అలంకారణలు చేపట్టాలని ఉద్యాన శాఖ, ఏపీఎంఐపీ ప్రాజెక్ట్ డైరెక్టర్‌ను ఆదేశించినట్లు తెలిపారు. పంచాంగ శ్రవణానికి సంబంధించి పురోహితులను, పూజకు అవసరమైన వస్తు సామాగ్రిని సమకూర్చుకోవాలని, షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడి, అల్పాహార ఏర్పాట్లను చేయాలని దేవాదాయ శాఖ అధికారిని ఆదేశించినట్లు తెలిపారు. శాలువాలు, మెమెంటోలు, బహుమతులు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని బాపట్ల ఆర్‌డిఒను ఆదేశించారు. అధికారులతో సమన్వయం చేసుకొని కార్యక్రమం విజయవంతం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని పర్యాటక శాఖ అధికారిని ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు.



మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ ప్రభుదాస్

ఎనిమిది మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి - దర్శి

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన ఉద్యోగ మేళాలో ఎనిమిది మంది నిరుద్యోగ యువకులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎవి కవిత తెలిపారు. ఉద్యోగ మేళాలో ఇండోసోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో 20 మంది నిరుద్యోగ యువత నమోదు చేసుకున్నట్లు తెలిపారు. వీరిలో 8 మంది యువతను ఉద్యోగాలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపికైన నిరుద్యోగ యువతను ఆమె ప్రశంసించారు. కార్యక్రమంలో ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె ప్రభుదాస్, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ నగేష్, స్కిల్ హబ్ ట్రైనింగ్ కో ఆర్డినేటర్ ఎస్ రమేష్ పాల్గొన్నారు.



ఉపాధి పనులు పరిశీలిస్తున్న సిఐటియు మాలకొండయ్య

200 రోజులు పని కల్పించాలి

ప్రజాశక్తి - వెలిగండ్ల

ఉపాధి హామీ పథకం ద్వారా పని దినాలు పెంచి 200 రోజులు చేయాలని మండల సిఐటియు కార్యదర్శి రాయళ్ళ మాలకొండ అన్నారు.శనివారం వెలిగండ్ల లోని అమ్మృత సర్వే మిని కుంట వద్ద ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద రోజులు పనిలో కుటుంబంలో ఇద్దరు ఉంటే 50, నలుగురు ఉంటే 25 రోజులకే పని దినాలు అయిపోతున్నాయని అన్నారు. కుటుంబానికి 200 రోజులు పని కల్పించాలని కోరారు. కూలీ తగ్గించేందుకు బయోమెట్రిక్, ఆధార్ ఆధారిత బ్యాంక్ అకౌంటుకు వేతనాల చెల్లింపులు వేసి ఫేషియల్ యాప్ అంటూ కొన్ని నిబంధనలు విధిస్తున్నారని అన్నారు. పని ప్రదేశంలో మౌలిక సౌకర్యాలైన నీడ కొరకు టెంటు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స కిట్లు, మంచినీరు తదితర సౌకర్యాలు కల్పించాలని కోరారు. ప్రభుత్వం ఉచితంగా గడ్డపారలు అందించాలని తెలిపారు. రోజుకు రూ.600 అమలు చేయాలని అన్నారు. రోజువారి కూలీ పే స్లిప్పులు ఇవ్వాలని, ఫీల్డ్ అసిస్టెంట్లకి మాండేజీ సిస్టం ఎత్తివేయాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని అన్నారు. జాబ్ కార్డు లేని వారికి జాబ్ కార్డు కల్పించాలని అన్నారు.

సహకార సంఘాల కంప్యూటరీకరణ వేగంగా చేయాలి

ప్రజాశక్తి- బాపట్ల జిల్లా

సహకార సంఘాల కంప్యూటరీకరణ వేగవంతం చేయాలని కలెక్టర్ జె వెంకట మురళి అధికారులను ఆదేశించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలోని సహకార సంఘాల వివరాలను కంప్యూటరీకరణ చేయడంలో అధికారుల అలసత్వంపై ఆయన అసహనం వ్యక్త చేశారు. కంప్యూటరీకరణ ఆలస్యంకు కారణాలపై అధికారులతో ఆయన ఆరా తీశారు. గుంటూరు జిల్లా పరిధిలోని 44 సహకార సంఘాల్లో 32 సంఘాల వివరాలు కంప్యూటరీకరణ చేశామని అధికారులు వివరించారు. మిగిలిన 12 సంఘాల్లో 8 వివరాలను వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని గుంటూరు జిల్లా డిసిసిఎం కలెక్టర్‌కు వివరించారు. ప్రకాశం జిల్లాలోని 68 సహకార సంఘాలలో 36 కంప్యూటరీకరణ చేశామని, మిగిలిన 32లో 22 సంఘాల వివరాలను 2 రోజుల్లో పూర్తి చేస్తామని ప్రకాశం జిల్లా సీఈఓ వివరించారు.



అధికారులతో సమీక్ష చేస్తున్న జిల్లా కలెక్టర్ వెంకట మురళి

గుంటూరు జిల్లాలో 4, ప్రకాశం జిల్లాలో 6 సంఘాల వివరాలు కంప్యూటరీకరించడంలో వచ్చే సమస్యలను పరిష్కరించవలసిందిగా పై అధికారులకు తెలిపామని, వారి నుంచి పరిష్కార మార్గం తెలిపిన వెంటనే కంప్యూటరీకరణకు చర్యలు తీసుకుంటామని ప్రకాశం, గుంటూరు జిల్లాల సీఈఓలు తెలిపారు. సమావేశంలో జెసి ప్రఖర్ జైన్, జిల్లా కో ఆపరేటివ్ అధికారి సిహెచ్ సాంసన్, జిల్లా కో ఆపరేటివ్ ఆడిట్ అధికారి కె యలమందరావు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలను తెలుసుకునేందుకే పల్లెనిద్ర

ప్రజాశక్తి- బాపట్ల జిల్లా

ప్రజల చెంతకు వెళ్లి సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడంతో పాటు ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలు, రోడ్డు భద్రత నియమాలు, హెల్మెట్, సీట్‌బెల్ట్‌ను ధరించడం వలన కలిగే రక్షణ తదితర పలు విషయాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి, చైతన్యం తీసుకు వచ్చే ఉద్దేశంతో ఎస్పీ తుషార్ డూడి 'పల్లె నిద్ర' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే పల్లె నిద్రలో ఎస్ఐ, ఆపై స్థాయి అధికారులు పాల్గొంటారు. జిల్లాలో ప్రతి శుక్రవారం రాత్రి పోలీస్ అధికారులు వారి పరిధిలోని గ్రామాల్లో పల్లె నిద్ర నిర్వహించనున్నారు. అందులో భాగంగా శుక్రవారం రాత్రి పోలీస్ అధికారులు వారి పరిధిలోని గ్రామాల్లో పల్లె నిద్ర నిర్వహించారు. బాపట్ల మండలంలోని టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వున్న



పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించిన పోలీస్ అధికారులు

దేవుడు మాన్యంలో బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు, సిఐ రాంబాబు, బాపట్ల రూరల్ స్టేషన్ పరిధిలో బర్తిపూడి గ్రామంలో రూరల్ సిఐ శ్రీనివాసరావు, వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వడ్లనగర్‌లో ఎస్ఐ భాగ్యరాజ్ పల్లె నిద్రలో పాల్గొన్నారు. స్థానిక ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఉపాధి కల్పన ధ్యేయంగా ప్రభుత్వం కృషి

ప్రజాశక్తి - సిఎస్ పురం

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే కాకుండా వలసల నివారణే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తున్నారని శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా స్థానిక టిడిపి కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు. టిడిపి జెండా ఆవిష్కరించారు. కనిగిరి ప్రాంతం వెనుకబడిన ప్రాంతమని అన్నారు. బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ ఎంతో కృషి చేశారని అన్నారు. మండలంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. సిఎస్‌పురం పట్టణంలో రూ.3కోట్లతో రోడ్ల నిర్మాణం పూర్తి చేసినట్లు తెలిపారు. ఏప్రిల్ 2న పిసిపల్లి మండలం దివాకరపురం వద్ద మంత్రి నారా లోకేష్, అనంత్ అంబానీచే బయో ప్లాంట్ ఏర్పాటుకు శంకుస్థాపన చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు డాక్టర్ బొమ్మన బోయిన వెంకటేశ్వర్లు, టిడిపి



సిఎస్‌పురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉగ్ర

మండల ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, సిఎస్‌పురం ఉపసర్పంచ్ పాములపాటి నరసయ్య, టిడిపి సీనియర్ నాయకులు నాగిశెట్టి చినమాల కొండయ్య, రామకృష్ణంరాజు, చెరుకుపల్లి వెంకటరెడ్డి, చావా శేఖర్, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, చావా సుబ్బయ్య, ఏసురత్నం, దాసరి మల్లికార్జున, బత్తుల వెంకటాద్రి, కె వెంకట కొండయ్య, పావలి తిరుపతయ్య, భైరవకోన ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ ముప్పాళ్ళ వెంకట నరసరాజు పాల్గొన్నారు.

వెలుగు సిసి అచ్చయ్యకు సిపిఎం నివాళి

ప్రజాశక్తి - హనుమంతునిపాడు

కనిగిరి మండలం చాకిరాల గ్రామానికి చెందిన జెన్నీపోగు అచ్చయ్య (54) అకాల మరణానికి చింతిస్తూ ఆయన మృతదేహానికి పూల మాల వేసి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. వెలిగండ్ల మండలం వెలుగు సిసిగా పనిచేస్తూ గత కొద్ది కాలం నుంచి అనారోగ్యంకు గురికావడం బాధాకరమైన విషయం అన్నారు. హనుమంతునిపాడు మండలంలో వెలుగు సీసీగా పనిచేసే క్రమంలో అనేక మంది వ్యవసాయ కార్మికులకు బ్యాంకు రుణాలు ఇప్పించి, నిస్వార్థంగా సహాయ సహకారం అందించినట్లు తెలిపారు. కనిగిరి ఎంపీపీ దంతులూరి ప్రకాశంకు మేనల్లుడని తెలిపారు. అచ్చయ్య సామాజిక స్పృహతో పేదలకు సహాయం చేసిన వ్యక్తిగా కొనియాడారు.



అచ్చయ్యకు నివాళి అర్పిస్తున్న బడుగు వెంకటేశ్వర్లు

ఆయనకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ప్రభుత్వం అచ్చయ్య ఉద్యోగాన్ని ఆయన జీవిత భాగస్వామికి ఇచ్చి అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. మిట్టపాలెం మాజీ సర్పంచి మాసపోగు చంద్రయ్య ఉన్నారు.

ఉగాది శుభాకాంక్షలు

ఎస్పీ తుషార్ డూడి

ప్రజాశక్తి- బాపట్ల జిల్లా



జిల్లా ఎస్పీ తుషార్ డూడి

జిల్లా ప్రజలకు, పోలీసులకు ఎస్పీ తుషార్ డూడి శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి ఎస్పీ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉగాది పండుగకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. చంద్రమాన క్యాలెండర్ ప్రకారం తెలుగు నూతన సంవత్సరం ఉగాది పండుగతోనే ఆరంభం అవుతుందన్నారు. ఉగాది పేరులోనే ఏడాది ప్రారంభమనే అర్థం ఉందని తెలిపారు. తీపి, పులుపు, చేదు, వగరు, ఉప్పు, కారం వంటి షడ్రుచులతో కలగలిసిన ఉగాది పచ్చడి లాగే పోలీసు ఉద్యోగ జీవితంలో కూడా పని ఒత్తిడి, కుటుంబ సమస్యలు, ఆరోగ్య సమస్యలు, ఉద్యోగ సమస్యలు ఉంటాయని వాటిని ధైర్యంగా సమయస్ఫూర్తితో అధిగమించినప్పుడే ఆనందాలు, సుఖ సంతోషాలు దరిచేరతాయని అన్నారు.



అన్నదానం చేస్తున్న సతీష్‌చంద్ర బంధువులు

వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి - దర్శి

అమెరికాలో నివాసం ఉంటున్న దర్శికి చెందిన సంగా సతీష్ చంద్ర డైరెక్టర్‌గా పదోన్నతి పొందిన సందర్భంగా పట్టణంలోని కురిచేడు రోడ్డులో ఉన్న షిరిడి సాయిబాబా వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం శనివారం చేశారు. ఆశ్రమానికి 25కేజీల బియ్యం, పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమం నిర్వహించిన వారిలో ఆయన కుటుంబ సభ్యులు అనిల, పిల్లలు, సహస్ర, సంగా నారాయణరావు, నారపు శెట్టి వీరాంజనేయులు పాల్గొన్నారు.



భోజనం తనిఖీ చేస్తున్న ఎంపిడిఒ డి ఈశ్వరమ్మ

మధ్యాహ్న భోజనం తనిఖీ

ప్రజాశక్తి- కొనకనమిట్ల

మండలంలోని రేగుమానుపల్లి పంచాయతీ పరిధిలోని గుర్రాల మడుగు ఎంపీయుపి పాఠశాల్లో మధ్యాహ్న భోజనాన్ని ఎంపిడిఒ డి ఈశ్వరమ్మ శనివారం తనిఖీ చేశారు. భోజనం, కూరలను నిశితంగా పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం, కోడిగుడ్డు పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి ఆరా తీశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. పాఠశాల ఆవరణ, రికార్డులను పరిశీలించారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. పాఠశాల అభ్యున్నతి కోసం పాటుపడుతున్న ఉపాధ్యాయులను అభినందించారు.

చలివేంద్రాలు ప్రారంభం

ప్రజాశక్తి - దొనకొండ

స్థానిక ఎన్టీఆర్ విగ్రహం సెంటర్‌లో టీడీపీ నాయకులు నాగసుబ్బారెడ్డి, పి చెన్నయ్యలు ఏర్పాటు చేసిన కూలింగ్ వాటర్ చలివేంద్రంను, రైల్వేస్టేషన్ ఆవరణలో వెంకన్నచౌదరి, చెంచయ్యచౌదరి ఏర్పాటు చేసిన చలివేంద్రంను టీడీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ శనివారం ప్రారంభించారు. వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగకరమని అభినందించారు.

కొత్త గొల్లపాలెంలో

ప్రతి సమస్యకూ పరిష్కారం : ఏలూరి

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి -వేటపాలెం ,చిన్నగంజాం

ముఖ్యమంత్రి చంద్రబాబు ఏప్రిల్ 1న పెద్దగంజాం పంచాయతీ పరిధిలోని కొత్తగొల్లపాలెం గ్రామంలో పర్యటించనున్నారు. అందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఏర్పాట్లకు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. తొలుత హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. పెన్షన్ల పంపిణీ లబ్ధిదారుల వివరాలు సేకరించారు. గ్రామమంతా కలియదిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తలతో ముఖాముఖి సభా వేదిక, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించే ప్రాంగణాన్ని పరిశీలించారు



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

గ్రామంలోని రచ్చబండ వద్ద గ్రామస్తులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ ఒకటో తేదీన పింఛన్ల పంపిణీ, చంద్రబాబు పర్యటనను పండుగలా నిర్వహించాలన్నారు. చంద్రబాబుకు అపూర్వ స్వాగతం పలకాలన్నారు. అధినేత రాకతో ఈ గ్రామ ఈ ప్రాంత రుపురేఖలు మారిపోయినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పోద వీరయ్య,న నాయకులు శ్రీహరి శ్రీనివాసరావు, నక్కల కృష్ణ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

బాధిత కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి- ఇంకొల్లు

మండల పరిధిలోని పావులూరు గ్రామానికి చెందిన మాజీ జడ్‌పిటిసి గుంజి వెంకటరావు కుటుంబాన్ని పర్చూరు ఎమ్మెల్యే సాంబశివరావు శనివారం పరామర్శించారు. గుంజి వెంకట్రావు తల్లి అంజమ్మ వద్ధాప్యరీత్యా అనారోగ్య కారణాలతో చని పోయింది. అందులో భాగంగా తొలుత ఎమ్మెల్యే సాంబశివరావు అంజమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో టిడిపి మండల అధ్యక్షుడు నాయుడు హనుమంతరావు, సీనియర్ నాయకులు చెరుకూరి రమేష్,ఇండ్ల శ్రీనివాస రావు, బోడంపుడి సుబ్బారావు తదితరులు ఉన్నారు.

పుట్టంరాజుకు ఉగాది పురస్కారం

ప్రజాశక్తి- అద్దంకి



రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉగాది పురస్కారం -2025 కు అద్దంకికి చెందిన పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి ఎంపికైనట్లు రాష్ట్ర సజనాత్మకత మరియు సాంస్కతిక సమితి వెల్లడించింది. సాహిత్య, కళారంగాల్లో విశేష సేవలందించిన శ్రీరామచంద్రమూర్తి సాహిత్యకారుడిగా, పరిశోధకుడిగా, సాంఘిక సేవకుడిగా విశేష కషి చేసి, పలు ప్రముఖ పురస్కారాలను అందుకున్నారు. ఆయన రచనలు, సాహిత్య కార్యక్రమాల్లో దశాబ్దాలుగా అందించిన కషిని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఈ పురస్కారాన్ని ప్రదానం చేయనుంది. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆదివారం నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా శ్రీరామచంద్రమూర్తి ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు. ఉగాది పురస్కారానికి ఎంపికైన శ్రీరామచంద్రమూర్తికి వారణాసి రఘురామశర్మ, డాక్టర్ యు. దేవపాలన, డివిఎం.సత్యనారాయణ ,కెవి.పోలిరెడ్డి, కూరపాటి రామకోటేశ్వరరావు, కుందా సుబ్బారావు, నిమ్మరాజు నాగేశ్వర రావు, అడుసుమల్లి అనంత కోటేశ్వరరావు, చుండూరి మురళీ సుధాకరరావు, కొండకావూరి కుమార్ ,కె.పాపారావు, ఆర్.రాజశేఖర్, చిన్నిమురళీకష్ణ, చప్పిడి వీరయ్య అభినందనలు తెలిపారు.

శింగరకొండలో ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి- అద్దంకి : మండల మండలం సింగరకొండ క్షేత్రవంలో కొలువైయున్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ఫాల్గుణ మాసం ఉత్తరాభాద్ర నక్షత్రం అమావాస్య సందర్భంగా దశసహస్రకదళీఫలపూజ శనివారం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ప్రాత్ణకాల సుప్రభాతం గోపూజ బిందెతీర్థం అనంతరం స్వామి వారికి అభిషేకం చేసి అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయదాతలుగా గుంటూరు చెందిన న్యూమార్ణింగ్ స్టార్ ట్రావెల్స్ అధినేత పొనకాల శ్రీనివాసరావు, యశోద దంపతులు వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. అనంతరం వేదపండితులు, అర్చకులు ఉభయదాతలు, భక్తులను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

ప్రజాశక్తి -రేపల్లె

స్థానిక మైనేని సీతారామయ్య కల్యాణ మండపంలో ఐలు జిల్లా కమిటీ సభ్యులు కెజిఎల్. శ్రీనివాసరావు అధ్యతన లాయర్స్ ఓరియెంటేషన్ ప్రోగ్రాం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలు రాష్ట్ర అధ్యక్షుడు నర్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ క్రిమినల్ చట్టాలపై శనివారం అవగాహన కల్పించారు. తొలుత ఐలులో సుదీర్ఘకాలం పనిచేసినా రేపల్లె ప్రాంత నాయకుడు, న్యాయవాది నిమ్మగడ్డ రామకష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐలు జనరల్ సెక్రటరీ ఎన్.మాధవరావు,రేపల్లె బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.వెంకట గిరిధర్ మాట్లాడుతూ న్యాయవాదుల సంక్షేమం, నూతన చట్టాలు, న్యాయవాదుల సమస్యలపై ప్రభుత్వాలు తీసుకోవాల్సిన చర్యలు గురించి మాట్లాడారు.



మాట్లాడుతున్న శ్రీనివాసరావు

ఈ సమావేశంలో ఐలు నాయకులు యడవల్లి రమేష్ మూర్తి, బి.లీలాకష్ణ, సిఐటియు జిల్లా అధ్యక్షుడు సిహెచ్.మణిలాల్, రేపల్లె బార్ అసోసియేషన్ పరిధిలోని న్యాయవాదులు పాల్గొన్నారు.

కోటేశ్వరరావు దంపతులకు సన్మానం

ప్రజాశక్తి - పంగులూరు

మండల పరిధిలోని అలవలపాడు విఆర్ఒ పొదిలి కోటేశ్వరరావు ఉద్యోగ విరమణ సందర్భంగా రెవెన్యూ కార్యాలయంలో శనివారం సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు సింగారావు మాట్లాడుతూ రెవెన్యూ ఉద్యోగం కత్తి మీదసాము వంటిదన్నారు. రెవెన్యూ ఉద్యోగం చేయాలంటే ప్రతినిత్యం టెన్షనుకు గురికావాల్సి ఉంటుందన్నారు. ఇలాంటి ఉద్యోగం చేస్తూ రిటైర్మెంట్ కావడం ఎంతో అదష్టమన్నారు. ప్రతి ఉద్యోగి ఏదో ఒక సమయంలో ఉద్యోగ విరమణ చేయాల్సిందేనని తెలిపారు. కోటేశ్వరరావు శేష జీవితం సంతోషంగా, ఆరోగ్యవంతంగా గడపాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం కోటేశ్వరరావు దంపతులను తహశీల్దారు, రెవెన్యూ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విఆర్ఒలు రవి ,బాబయ్య, చింపారావు, పరశురాం రెడ్డి, పీటర్, అలవలపాడు సెక్రెటరీ లాం సునీత, కోటేశ్వరరావు సన్నిహితులు, బంధువులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కోటేశ్వరరావు దంపతులను సన్మానిస్తున్న రెవెన్యూ సిబ్బంది

విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి - పంగులూరు

మండల పరిధిలోని కోటపాడు మండలపరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మండల స్థాయిలో టాలెంట్ టెస్ట్ శనివారం నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్టుకు కోటపాడు యుపి స్కూల్, కొండమూరు, ముప్పవరం, కొండమంజులూరు, అలవలపాడు, రేణింగ వరం, చందలూరు, పంగులూరు, బూదవాడ పాఠశాలలో చెందిన విద్యార్థులు హాజరయ్యారు. టాలెంట్ టెస్ట్‌ను ఎంఇఒ జి. వీరాంజనేయులు ప్రారంభించారు. టాలెంట్ టెస్టులో రేణింగవరం యుపి స్కూల్ విద్యార్థులు ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించారు. మూడవ స్థానాన్ని కొండ మంజులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, నాలుగవ స్థానాన్ని బూదవాడ హైస్కూల్ విద్యార్థి, ఐదవ స్థానాన్ని కోటపాడు ఎపి స్కూల్ విద్యార్థి సాధించారు. ఈ కార్యక్రమంలో కోటపాడు యుపి స్కూల్ హెచ్ఎం వేణుబాబు, విద్యాదాత అజిత్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వడ్డవలి వీరనారాయణ తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు



మాట్లాడుతున్న సాహితి

'సెయింట్ ఆన్స్'లో సెమినార్

ప్రజాశక్తి-వేటపాలెం

స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో 'ఉమన్ ఎంట్రపెన్యుయర్షిప్ - ఆపర్చునిటీస్ అండ్ ఛాలెంజెస్'పై శనివారం సెమినార్ నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. ఉమన్ ఎంట్రపెన్యుయర్షిప్ - ఆపర్చునిటీస్ అండ్ ఛాలెంజెస్' పై కళాశాల ఎంబిఎ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ప్రిన్సిపల్ కె. జగదీష్ బాబు తెలిపారు. ఈ సెమినార్ కు ముఖ్య అతిథిగా ఎపి టూరిజం కన్సల్టెంట్ దివి సాహితి విచ్చేసినట్లు ఎంబిఎ విభాగాధిపతి ఆర్. ఇమ్మానియేలు తెలిపారు. ఈ సెమినార్‌లో సాహితి మాట్లాడుతూ ప్రతి మహిళ నేడు అందుబాటులోని సామాజిక, ఆర్థిక, వనరులను ఉపయోగించుకొని ఔత్సాహిక పారిశ్రామిక వేత్తగా ఎదగాలని ఆకాంక్షించారు. మహిళలలు వివిధ ప్రాంతాలలో వ్యాపార అవకాశాలు ఉన్న అంశాలను పరిశీలించి వాటికి సామాజిక మాధ్యమాల ద్వారా దేశ విదేశాలలో ప్రాచుర్యం కల్పించాలన్నారు. మార్కెటింగ్ చేయటం ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలుగా ఎదగ వచ్చునని తెలిపారు. ప్రభుత్వం బ్యాంకుల ద్వారా కల్పించే రుణ సౌకర్యాలు, పన్నురాయితీలను ఉపయోగించుకొని ఆర్థికంగా లబ్ధి పొందవచ్చునని తెలిపారు. సెమినర్‌కు యస్. చాంద్‌బాషా కన్వీనర్ వ్యవహరించారు. సెమినార్‌లో ఎంబిఎ విభాగం అధ్యాపకులు విద్యార్థినులు పాల్గొన్నారు

'ఓటు హక్కు' నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి అద్దంకి : 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కుకు నమోదు చేసుకోవాలని నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి విజయ జ్యోతి కుమారి తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఓటరు జాబితా నమోదుపై బిఎల్ఒలకు శనివారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ బి.రవీంద్ర అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జ్యోతి కుమారి తప్పులు లేకుండా ఖచ్చితమైన సమాచారంతో ఓటరు జాబితా తయారు చేయాలన్నారు. మరణించిన వారి వివరాలను సేకరించి ఓటరు జాబితా నుంచి తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు



మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ రవీంద్ర

పట్టణాభివృద్ధికి సహకరించాలి

ప్రజాశక్తి- అద్దంకి

అద్దంకి పట్టణాభివృద్ధికి కౌన్సిలర్లు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ బి.రవీంద్ర కోరారు. కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్‌పర్సన్ ఎస్తేరమ్మ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బైపాస్ నిర్మాణానికి రూ.15 కోట్ల అంచనాతో ప్రభుత్వాని నివేదిక అందజేసినట్లు తెలిపారు. సాగర్ కాలవ చుట్టూ ప్రక్కల జింగిల్ క్లియరెన్స్ కోసం రూ. 25 లక్షలతో టెండర్లు పిలిచినట్లు తెలిపారు. అనంతరం 20 అంశాలు చదివి కౌన్సిల్ ఆమోదం కోసం చైర్పర్సన్ ముందు ఉంచగా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన ఎన్టీఆర్

మంత్రి స్వామి



మర్రిపూడిలో మాట్లాడుతున్న మంత్రి స్వామి

ప్రజాశక్తి-మర్రిపూడి

తెలుగువారి ఆత్మగౌర వాన్ని ప్రపంచం నలు మూలలా చాటిన వ్యక్తి తెలుగు దేశం వ్యవస్థాపకులు, కీర్తిశేషులు నందమూరి తారక రామారావు అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మర్రిపూడి మండల కేంద్రంలో ఆయన ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి.. నివాళులర్పించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు పూలమాలలు వేసి.. నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు యర్రమోతు శ్రీనివాసులు, రేగుల వీరనారాయణ, చేరెడ్డి నర్సారెడ్డి, గొంటు హనుమారెడ్డి, తుళ్లూరు వెంకట నరసింహం, ఎర్రం రెడ్డి వెంకట్‌రెడ్డి, గురుజాల రాజేష్, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

– పొదిలి పట్టణంలో తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కాటూరివారిపాలెంలో ఎన్టీఆర్, కాటూరి నారాయణస్వామి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మిఠాయిలు పంచారు. కార్యక్రమాల్లో మండల టిడిపి అధ్యక్షులు మిగతా ఓబుల్ రెడ్డి, ముల్లా కుర్దుష్, కాటూరి నారాయణ ప్రతాప్, గునుపూడి భాస్కర్, అనిల్ పాల్గొన్నారు.

సెలవు రోజుల్లోనూ పన్నులు చెల్లించొచ్చు..

కమిషనర్ కె.వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఈ నెల 30, 31 తేదీల్లో సెలవు రోజులైనా నగర పాలక సంస్థ కార్యాలయాల్లో, సచివాలయాల్లో ఆస్తి పన్ను, ఖాళీ స్థలం పన్ను, మంచినీటి కుళాయి ఛార్జీలు కట్టించుకుంటారని ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు పన్నులు కట్టించుకొనే సిబ్బంది ఉంటారని పేర్కొన్నారు. ఆస్తి పన్నులను ఏకమొత్తంగా చెల్లించిన వారికి వడ్డీపై 50 శాతం మాఫీ ఇస్తూ.. ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.

'ఉగాది' శుభాకాంక్షలు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

శ్రీ విశ్వావసు తెలుగు సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు రాష్ట్ర సమాచార పౌర సంబంధాల, గృహ నిర్మాణ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొలుసు పార్థసారథి, రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, ఎస్.పి తుషార్ డూడి వేర్వేరు ప్రకటనల్లో ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు సంవత్సరం ఉగాది పండుగ సందర్భంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పండుగను ఆనందంగా జరుపు కోవాలని ఆకాంక్షించారు.



ఉగాది పచ్చడి అందజేస్తున్న విద్యార్థులు

'క్విస్' కళాశాలలో సంబరాలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలులోని క్విస్ కళాశాలలో ఉగాది, రంజాన్ సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులంతా సంప్రదాయ దుస్తుల్లో వచ్చి ఉగాది పచ్చడిని తయారు చేశారు. ముస్లిం విద్యార్థులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉగాది సంబరాల సందర్భంగా యాజమాన్యం సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా క్విస్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ శ్రీ గాయత్రి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

లోకేష్ పర్యటనను విజయవంతం చేయాలి

ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

ప్రజాశక్తి-పామూరు

ఏప్రిల్ రెండున పిసిపల్లి మండలంలో బయో గ్యాస్ ప్లాంట్ శంకుస్థాపనకు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ రానున్నారని, ప్రతి కార్యకర్త లోకేష్ పర్యటనను విజయవంతం చేయాలని కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక శేషమహాల్ థియేటర్లో కార్యకర్తల సమావేశం పార్టీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ కార్యకర్తల కషి వల్లే పార్టీ ఎంతో అభివద్ధి చెందిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో యువ నాయకులు యారవ శ్రీనివాసులు, ఎల్‌ఎన్‌పురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు, ఇర్రి కోటిరెడ్డి, ఎస్కే రహంతుల్లా, పి రమణయ్య, వీరబాబు, ఎం రమణయ్య, పి రామారావు, శంకర్ పాల్గొన్నారు.

హైవేలో నిర్మానుష్య ప్రదేశాల తనిఖీ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరగడానికి అవకాశం ఉన్న ప్రదేశాలను తరచూ తనిఖీ చేస్తూ ఉండాలని ఎస్పీ తుషార్‌డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం జిల్లాలోని పోలీస్ అధికారులు చట్టవ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా వున్న బహిరంగ ప్రదేశాలపై నిఘా పెట్టారు. అద్దంకి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నామ్ హైవే పరిసర ప్రాంతాలలో నిరుపయోగంగా ఉన్న భవనాలు, వెంచర్లు ఇతర నిర్మానుష్యమైన ప్రదేశాలను అద్దంకి పట్టణ సిఐ సుబ్బరాజు వారి సిబ్బందితో, కొరిశపాడు, మేదరమెట్ల పోలీస్ స్టేషన్‌ల పరిధిలో హైవే పరిసరాలలో ఉన్న నిర్మానుష్యమైన ప్రదేశాలను అద్దంకి సర్కిల్ సిఐ మల్లిఖార్జున వారి సిబ్బందితో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా ఉండే ప్రదేశాలను గుర్తించడం జరిగిందన్నారు. ఆ ప్రదేశాలను పోలీసు అధికారులు తరచూ తనిఖీ చేస్తూ ఉంటారన్నారు. జాతీయ రాష్ట్రీయ రహదారుల పక్కన ఉండే ప్రదేశాలు, నిరుపయోగంగా ఉన్న భవనాలు, వెంచర్లు ఇతర ప్రదేశాలలో అసాంఘిక కార్యకలాపాలు జరిగే అవకాశం ఉందన్నారు. బహిరంగంగా మద్యం సేవించడం, ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడడానికి అవకాశం వున్న ప్రదేశాలలో డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టి.. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వెయ్యడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

విద్యుత్ ఛార్జీలపై ఉద్యమం



పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని, ట్రూఅప్, సర్ ఛార్జీల భారాన్ని తొలగించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని ఎటువంటి ఛార్జీలు పెంచబోమని చెప్పిన ప్రభుత్వం మాట తప్పింది. ప్రజలపై విద్యుత్ ఛార్జీల బాదుడు కార్యక్రమాన్ని మానుకోవాలని వినియోగదారులు డిమాండ్ చేశారు. అదానీ గ్రూప్‌తో చేసుకున్న సెకీ ఒప్పందాలను రద్దు చేసుకోవాలని, వ్యవసాయ పంపుసెట్లకు, నివాసాలకు స్మార్ట్‌మీటర్లను బిగించడం మానుకోవాలని కోరుతున్నారు. గతంలో వాడుకున్న విద్యుత్‌కు నేడు బిల్లులు వేసే విధానాన్ని రద్దు చేయాలని, అదానీతో సెకీ ఒప్పందాలు అమలు చేయడం అంటే విద్యుత్ రంగ బాధ్యత నుండి ప్రభుత్వం తప్పుకోవడమేనని, ఒప్పందాలను రద్దు చేయాలని కోరుతున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ 'స్మార్ట్ మీటర్లను పగలగొట్టండి' అని పిలుపునిచ్చిన టిడిపి నేతలు అధికారంలో వచ్చిన తరువాత స్మార్ట్ మీటర్లను సమర్ధించడాన్ని విద్యుత్ వినియోగదారులు తప్పుపడుతున్నారు. ప్రజలకు భారంగా మారిన విద్యుత్ అదనపు ఛార్జీలను ఇచ్చిన మాట ప్రకారం రద్దుచేసి అన్ని రకాల సర్దుబాటు చార్జీలను ప్రభుత్వం భరించాలని డిమాండ్ చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం సర్దుబాటు పేరుతో ప్రజలపై రూ.20 వేల కోట్ల భారం మోపడం దుర్మార్గమని సిపిఎం నేతలు ఈ సందర్భంగా పేర్కొన్నారు. తక్షణమే ప్రజలపై భారాలు మోపే విధానాలను మానుకోవాలి. లేకుంటే ప్రజలు మరో విద్యుత్ పోరాటం నడపాల్సి వస్తోంది.

అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలను కేటాయించి, పక్కాగృహాలు మంజూరు చేయాలని, కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నా కార్యక్రమాలను చేపట్టారు. పేద మహిళలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, రేషన్ కార్డులు ఇవ్వాలని, ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్-6 పథకాలు అమలు చేయాలని కోరారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పేదలకు ఇళ్ల స్థలాలను కేటాయిస్తున్నట్లు ఆయా సచివాలయాలలో లబ్ధిదారుల జాబితాన్ని విడుదల చేసినప్పటికీ అవి కాగితాలకే పరిమితమయ్యాయి. ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం పట్టణవాసులకు రెండు సెంట్లు, రూరల్ వాసులకు మూడు సెంట్లు అధికారంలోకి రాగానే ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని హామీ ఇచ్చింది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్నా నేటికీ వాటి గురించిన ఊసే లేకపోయింది. ఒకవైపు పెరిగిపోతున్న నిత్యావసర సరకుల ధరల కారణంగా పేద కుటుంబాలు ఇబ్బందుల పాలవుతున్నాయి. కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీనీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వాధికారులు లంచాలు తీసుకుంటూ పట్టుబడటం తరచుగా జరుగుతుంది. ఏసీబీ అధికారులు దాడులు చేసి కేసులు నమోదు చేస్తున్నా అవినీతి తగ్గడం లేదు. ప్రకాశంజిల్లా చీమకుర్తి ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్ ఏసీబీకి చిక్కారు. కళాశాలలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగి జీతం బిల్లు పెట్టేందుకు ప్రిన్సిపాల్ లంచం డిమాండ్ చేశారు. సదరు ఉద్యోగి నుంచి రూ 17,500 లంచం తీసుకుంటుండగా ప్రవీణ్ కుమార్‌ని ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.

నాసిరకం మిరప విత్తనాల సాగుతో రైతులు ఏటా నష్టపోతున్నారు. అధికారులు దాడులు చేస్తున్నా అక్రమార్కులు ఆగడం లేదు. నాసిరకం మిరప విత్తనాల వ్యాప్తి నిరోధక చర్యలో భాగంగా గుంటూరు జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు బాపట్ల జిల్లా, సంతమాగులూరు మండలం మామిళ్ళపల్లి గ్రామ శివారులోని మారుమూల ప్రాంతంలోని వ్యవసాయ పొలంలో నాసిరకం మిరప విత్తనాల యూనిట్‌పై దాడులు చేశారు. గుంటూరు పట్టణానికి చెందిన చెన్నకేశవ ట్రేడర్స్ వారు రహస్యంగా రాత్రి వేళల్లో మాత్రమే నాసిరకం మిరప విత్తనాల ప్రాసెసింగ్ నుచేస్తున్నట్లు తెలియడంతో దాడులు చేసి.. అనధికారికంగా ప్రాసెసింగ్ చేయబడి రవాణాకి సిద్ధంగా ఉన్న నాసిరకం మిరప విత్తనాలు 3,500 కేజీలు, ప్రాసెసింగ్ చేయని మెటీరియల్ 4,375 కేజీల వరకు స్వాధీనం చేసుకున్నారు.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల అనంతరం జరిగిన స్థానికసంస్థల ఎన్నికల్లో వైసిపి తన పట్టును నిలబెట్టుకుంది. సహజంగా అధికారపార్టీ వైపు మండలాల్లో, గ్రామాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు మొగ్గు చూపుతారు. కానీ రెండు జిల్లాల్లో జరిగిన ఇటీవల జరిగిన ఎంపిపి, కోఆప్షన్ సభ్యులు, పంచాయితీ ఉప సర్పంచ్ ఎన్నికల్లో పార్టీల బలాబలాల్లో మార్పు రాలేదు. వైసిపికి చెందిన వారు టిడిపి వైపునకు వచ్చే ఆలోచన చేయలేదు. దీంతో వైసిపి తనకు బలం ఉన్న మేర స్థానాలను దక్కించుకుంది.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటికి మూడు పర్యాయాలు జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి చంద్రబాబు తన మంత్రివర్గంతో కలిసి సమావేశమయ్యారు. జిల్లాల అభివృద్ధికి కలెక్టర్లు పలు రకాల నివేదికలు ఇచ్చారు. కానీ దేనికీ కూడా నిధులు మంజూరు కాకపోవడంతో పలు అభివృద్ధి ప్రణాళికలు ప్రతిపాదనలకే పరిమితమయ్యాయి. టిడిపి అధినేత చంద్రబాబు తమ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, అధికార పార్టీ నేతలు ఎవరూ కూడా అక్రమ ఇసుక అమ్మకాలు, రేషన్ బియ్యం అమ్మకాలు, మద్యం సిండికేట్ వ్యవహారాల జోలికి వెళ్లవద్దని పలు సందర్భాల్లో హెచ్చరిస్తున్నారు. అందరి పనితీరు గమనిస్తున్నట్లు, నిఘా ఉన్నట్లు చెబుతున్నారు. ప్రజాప్రతినిధులు నియోజకవర్గాల్లో వ్యవహరిస్తున్న విధానాలు, పనితీరు గురించి సర్వేలు చేస్తున్నట్లు చెప్పారు. కానీ ఇవేవీ అధికార పార్టీ నేతలు పట్టించుకోవడం లేదు. గత వైపిపి పాలకులకు మించిన రీతిలో పలు అక్రమచర్యలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా అండదండగా ఉంటున్నారు. ధనార్జనే ధ్యేయంగా అన్ని రకాలుగా ఆదాయాలు పొందుతున్నారు. కొందరు ప్రజాప్రతినిధులు నేరుగా అక్రమార్కులతో చేతులు కలుపుతున్నారు. కొందరు తమ అనుచరుల ద్వారా నియోజకవర్గాల్లో లోపాయికారీ వ్యవహారాలు నడుపుతున్నారు. కూటమి ప్రభుత్వంలో యువనేతలుగా ఉన్నవారు కూడా ధనార్జనకే ప్రాధాన్యత ఇవ్వడం గమనార్హం.

- ప్రజాశక్తి, బాపట్ల జిల్లా